# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -74 | గురువారం 4-1-2024 | పేజీలు -4. | వెల రూ.2/-





ఓటీటీ లోకి వచ్చేస్తున్న యానిమల్ మూవీ..?

## రాష్ట్రానికి జగన్ అక్కర్లేదు



- రూ.12 లక్షల కోట్లు అప్పులు చేసిన జగన్ ప్రభుత్వం
-వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అప్పులమయం చేశారు
-అభివృద్ధి మాత్రం పూర్తిగా కుంటుపడింది
-టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు


వివరాలు 2లో


## చమురు ధరలు తగ్గుతున్నాయి

- లీటర్‌కు రూ.6 మేర తగ్గే అవకాశం ఉంది కేంద్ర

-పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురీ




2లో


## ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు

- వందశాతం అమలు చేసి తీరుతాం

-మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి




వివరాలు 2లో


## పార్లమెంట్‌లో తెలంగాణ గళం

# బలం ఉండాల్సిందే

### తెలంగాణ ప్రయోజనాలు కాపాడేది బిఆర్ఎస్ మాత్రమే

### పార్లమెంట్ స్థాయి సమిక్షలో కెటిఆర్



**హైదరాబాద్,జనవరి3జనవాహిని**

:తెలంగాణ బలం.. తెలంగాణ గళం.. తెలంగాణ దళం పార్లమెంట్‌లో ఉండాలని..అందుకే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాలకు ఏకైక ప్రతినిధి బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమిక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై నేతలతో ఆయన సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'ప్రధానంగా చర్చించిన అంశం ఏంటంటే.. బీఆర్ఎస్ నాయకులను పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఎందుకు గెలిపించాలి? ఏ కారణం చేత ఓటు వేయాలి ? బీఆర్ఎస్ ఎంపీలను ఎందుకు గెలిపించాలంటే.. తెలంగాణ బలం.. తెలంగాణ గళం.. తెలంగాణ దళం పార్లమెంట్‌లో ఉండాలి అంటే.. తెలంగాణ అన్న మాట ధైర్యంగా ఉచ్చరించబడాలంటే.. తెలంగాణ ప్రయోజనాల కోసం రాజీ లేకుండా కొట్లాడాలంటే.. తెలంగాణ ప్రయోజనాల కోసం


- మిగతా 2లో పేజిలో





# రాష్ట్రానికి అమరరాజా..

- లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి సంసిద్ధం
- దివిటిపల్లిలో గిగా ప్రాజెక్టు ఏర్పాటుకు అంగీకారం
- భారీ పెట్టుబడులు పెట్టనున్న అమర్ రాజా
- సిఎం రేవంత్ రెడ్డితో సంస్థ ఆశికారులు భేటీ


**హైదరాబాద్,జనవరి3 జనవాహిని**

తెలంగాణలో పెట్టుబడులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమర్ రాజా కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గల్లా జయదేవ్ సంప్రదిం పులు జరిపారు. అమర రాజా ఎనర్జీ మొబిలిటీ (గతంలో అమర రాజా బ్యాటరీస్) రాష్ట్రంలోని దివిటిపల్లిలో లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి సంబంధించిన గిగా ప్రాజెక్టు నెలకొల్పుతోంది. ఈ పరిశ్రమల స్థాపనకు సంబంధించిన పురోగతిపై బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గల్లా జయదేవ్ తో చర్చలు



జరిపారు. తెలంగాణ ప్రభుత్వం అందించే సహాయ సహకారాలపై సమావేశంలో చర్చించారు. అమర రాజా ఎనర్జీ %ఒ% మొబిలిటీ భారతదేశంలోని ప్రముఖ ఎనర్జీ స్టోరేజ్, మొబిలిటీ ఎంటర్‌ప్రైజ్‌లో ఒకటి. పారిశ్రామిక, ఆటోమోటివ్స్ రంగంలో ఉపయోగించే బ్యాటరీల తయారీదారులలో అతిపెద్ద కంపెనీ. పెరుగుతున్న ఎలక్ట్రిక్ మొబిలిటీ, ఎనర్జీ స్టోరేజ్ మార్కెట్‌కు అనుగుణంగా అడ్వాన్స్‌డ్ ఎనర్జీ


- మిగతా 2లో పేజిలో

## వికసిత్ భారత్ ద్వారా కేంద్ర పథకాలను వివరిస్తున్నాం

- కేంద్ర పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా చెప్పుకుంటున్నారు
- పదేళ్లలో ప్రజలకు ఏం చేసేమో మనమే చెప్పాలి
- బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి
- ఎన్నికలకు సమాయత్తయ్యేలా బీజేపీ సమావేశాలు


వివరాలు 2లో


# ఆరు గ్యారెంటీలు పక్కా అమలు

ఇందుకోసం గ్రామ కమిటీల ఏర్పాటు

- లోక్‌సభ ఎన్నికల్లో వ్యూహంపై విస్తృతంగా చర్చ పిసిసి విస్తృతస్థాయి సమావేశంలో పలు నిర్ణయాలు

- పిసిసి చీఫ్ రేవంత్ నేతృత్వంలో గాంధీభవన్‌లో భేటీ

-హాజరైన పార్టీ నూతన ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ



హైదరాబాద్,జనవరి3 జనవాహిని తెలంగాణ కాంగ్రెస్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆరు గ్యారెంటీల అమలు కోసం గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్‌గా దీపాదాస్ మున్షీ నియామకం అయిన తర్వాత తొలిసారి గాంధీభవన్‌లో రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ భేటీలో లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలతో పాటు పలు అంశాలపై చర్చించారు. అనంతరం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రతి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం ఎకరం స్థలం కేటాయించాలని నిర్ణయించారు. అలాగే స్టేట్ ఎస్సీ కమిషన్‌ను రద్దుచేసి, దాని స్థానంలో కొత్త కమిషన్‌ను తీసుకురావాలని


- మిగతా 2లో పేజిలో




## ఏపీలో కుట్రలు, కుతంత్రాలు

- కుటుంబాలను రాజకీయాలకు వాడుకోబోతున్నారు
- ఏపీ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి
- ఏపీ రాజకీయాలు రసవత్తరంగా మారే అవకాశాలు ఉంది
- ఏపీ సీఎం వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు

**అమరావతి,జనవరి3జనవాహిని**

చాలారోజుల క్రితమే అన్న జగన్‌తో విభేదించి తెలంగాణలో పార్టీ పెట్టారు వైఎస్ షర్మిల. కొన్నాళ్లు అక్కడే రాజకీయాలు నడిపారు వైఎస్ షర్మిల. ఇప్పుడు సడెన్‌గా కాంగ్రెస్ కండువాతో ఏపీవైపు దూసుకొస్తున్నారు షర్మిల. ఇదే ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నారు. గతంలో అన్న వదిలిన బాణంగా ఇదే కాంగ్రెస్‌పై కయ్యానికి కాలుదువ్విన షర్మిల.. ఇప్పుడు అదే పార్టీని వేదికగా చేసుకుని అన్నపైకి దూసుకొస్తున్నారా? అనే ముచ్చట రాజకీయంగా హాట్ టాపిక్ అవుతోంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోకి అడుగు పెడుతున్నారు వైఎస్ షర్మిల. ఈనేపథ్యంలోనే డిసెంబర్ 4న కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రెఢీ అయ్యారు. కుటుంబసమేతంగా ఢిల్లీ వెల్లిన షర్మిల.. కాంగ్రెస్ పార్టీ పెద్దలు రాహుల్ గాంధీ,


- మిగతా 2లో పేజిలో

# రాష్ట్రానికి జగన్ అక్కర్లేదు



అమరావతి,జనవరి3 : గాడితప్పిన రాష్ట్రాన్ని దారిలో పెట్టాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ద్వారకానాథరెడ్డి, సిట్టింగ్ ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య, మాజీ మంత్రి దాడి వీరభద్రరావుతో పాటు వివిధ జిల్లాలకు చెందిన వైసీపీ నేతలు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. చంద్రబాబు వారిని సాదరంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా.. ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశానని..ఇంత దారుణమైన సీఎంను, పాలనను మాత్రం ఎప్పుడూ చూడలేదని జగన్ పై చంద్రబాబు తీవ్రంగా మండిపడ్డారు. ఈ ప్రభుత్వం రూ.12 లక్షల కోట్ల అప్పులు చేసిందని.. అభివృద్ధి మాత్రం పూర్తిగా కుంటుపడిందన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అప్పులమయం చేశారని మండిపడ్డారు.

పాఠశాలల భవనాలకు రంగులు వేయడమే అభివృద్ధి కాదు, అందులో చదువుకున్న విద్యార్థులకు మంచి ఉద్యోగాలు వస్తే.. అదే నిజమైన విద్యాభివృద్ధి అని చంద్రబాబు అన్నారు. టీడీపీ హయాంలో 100 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు. వాటన్నింటినీ వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని దుయ్యబట్టారు. టీడీపీ హాయంలో విదేశీ విద్య కోసం ఒక్కొక్కరికి రూ.15లక్షలు ఆర్థిక సాయం చేసిన ఘనత తమకే దక్కిందన్నారు. ఎమ్మెల్యేలను బదిలీ చెయడం తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని చంద్రబాబు ఆరోపించారు. వైసీపీ నాయకులను ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. అందుకే ఎమ్మెల్యేలు, మంత్రులను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారన్నారు. ఐదేళ్లుగా ఎమ్మెల్యేలు తప్పులు చేస్తుంటే మీరు,

మీ ఇంటెలిజెన్స్ ఏం చేసిందని బాబు ప్రశ్నించారు. ఎవరికి కావాల్సింది వారు దోచుకుతిన్నారన్నారు. ఇప్పుడేమో సర్వేల పేరుతో నాటకాలాడుతున్నారని బాబు విమర్శించారు. రాష్ట్రానికి జగన్ అక్కర్లేదని సర్వేలు చెబుతున్నాయన్నారు. ఇసుక, మద్యం దందాలతో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారన్నారు. ప్రజా వ్యతిరేకత రాగానే ఎమ్మెల్యేలను మారుస్తున్నారన్నారు. జగన్.. రాజధాని మార్చలేరని, కనీసం విశాఖపట్నం కూడా వెళ్ల లేరని చంద్రబాబు ఆరోపించారు. ఏప్రిల్ తర్వాత టీడీపీ ప్రభుత్వమే వస్తుందని బాబు జోస్యం చెప్పారు. జగన్ మంచికి.. చెడుకీ తేడా తెలియని వ్యక్తి అన్నారు. టీడీపీ-జనసేన అధికారం కోసం ప్రయత్నించడం లేదన్నారు. 5 కోట్ల మంది ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జగన్ రాజకీయాల్లో లేకపోతే రాష్ట్రంలో ఇంత విధ్వంసం జరిగేది కాదన్నారు. జగన్ పార్టీనే కాకుండా రాష్ట్రాన్ని కూడా గందరగోళంలోకి నెట్టారని జగన్ పై చంద్రబాబు తీవ్రంగా మండిపడ్డారు. మరోవైపు విజయనగరంలో టీడీపీ కార్యకర్త కోరాడ అప్పారావు కుటుంబ సభ్యులను బుధవారం నారా భువనేశ్వరి పరామర్శించారు.

చంద్రబాబు అరెస్టను తట్టుకోలేక గుండెపోటుతో గతేడాది సెప్టెంబరు 10న అప్పారావు మృతిచెందాడు. దీంతో ఆ కుటుంబం తీవ్ర మనోవేదనకు గురి అయింది. బాధిత కుటుంబాన్ని బుధవారం నారా భువనేశ్వరి పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. భార్య పద్మావతి, కుమారుడు జయంత్‌సాయితో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి పార్టీ తరుపున రూ.3లక్షల చెక్కును అందించారు. తెలుగుదేశం పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని నారా భువనేశ్వరి అప్పారావు కుటుంబసభ్యులకు భరోసా ఇచ్చారు.

# రాష్ట్రానికి అమరరాజా..



(మొదటి పేజి తరువాయి)

స్టోరేజ్ టెక్నాలజీని ప్రవేశపెట్టేందుకు మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో అమర రాజా ఒక గిగా కారిడార్‌ను ఏర్పాటు చేస్తోంది. దేశంలోనే పెద్దదైన అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ (%ాూజజ%), లిథియం-అయాన్ బ్యాటరీ తయరీ ఫ్యాక్టరీని ఇక్కడ నెలకొల్పుతోంది. తెలంగాణ న్యూ ఎనర్జీ పార్క్, బ్యాటరీ ప్యాక్ అసెంబ్లింగ్ యూనిట్, శంషాబాద్‌లోని ఇ-పాజిటివ్ ఎనర్జీ ల్యాబ్స్ పేరుతో రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ హబ్‌ను ఏర్పాటు చేయనుంది. మొత్తం రూ.9,500 కోట్ల పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో దాదాపు 4,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. దాదాపు అదే సంఖ్యలో పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధి పథంలో అమర రాజా కీలక భాగస్వామి అని అన్నారు. తెలంగాణలో ఆ కంపెనీ తలపెట్టిన పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తగినంత సహాయ సహకారాలను అందిస్తుందని భరోసా ఇచ్చారు. అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ గిగా ఫ్యాక్టరీ, ప్యాక్ అసెంబ్లీ, ఇ పాజిటివ్ ఎనర్జీ ల్యాబ్‌ల నిర్వహణకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. క్లీన్ ఎనర్జీకి తెలంగాణ కట్టుబడి ఉందని, అడ్వాన్స్డ్ కెమిస్ట్రీ సెల్ వంటి అధునాతన స్టోరేజీ టెక్నాలజీలకు, కొత్త పరిశ్రమల స్థాపనకు తెలంగాణ రాష్ట్రం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. తమ ప్రాజెక్టును వేగంగా అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న మద్దతుకు అమర రాజా ఎనర్జీ %డ% మొబిలిటీ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ జయదేవ్ గల్లా ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో తమ ప్రాజెక్టును మరింత విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రోజురోజుకు విస్తరిస్తున్న ఎలక్ట్రానిక్ వెహికల్స్, న్యూ ఎనర్జీ రంగంలో తెలంగాణ ప్రభుత్వం ప్రధాన భూమిక పోషిస్తోందని, కొత్త పరిశ్రమల స్థాపనకు తగినంత మద్దతును ఆశిస్తున్నామని అన్నారు. న్యూ ఎనర్జీ, లిథియం అయాన్ బ్యాటరీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలతో పాటు వివిధ రంగాలలో తెలంగాణలో పెట్టుబడులకు తమ కంపెనీ సంసిద్ధతను ఆయన వ్యక్తపరిచారు.

## ఆరు గ్యారెంటీలు పక్కా అమలు

(మొదటి పేజి తరువాయి)

నిర్ణయించారు. అలాగే జోనల్ వ్యవస్థను సమీక్షించేందుకు కమిటీ వేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి అధికారం చేపట్టిన తర్వాత తొలిసారి పీసీసీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో ఏఐసీసీ కార్యదర్శులు, మంత్రులు, ఎన్నికల, రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులతో పాటు కాంగ్రెస్ జిల్లాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, పార్టీ అధికార ప్రతినిధులు పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని రేవంత్ నిర్ణయించారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింతగా చేరువ చేయవచ్చని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసినవారికి పదవులు వస్తాయని, పార్టీ గుర్తింపు ఇస్తుందని రేవంత్ చెప్పారు. ఇదిలావుంటే సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళున్నారు. గురువారం ఢిల్లీలో ఏఐసీసీ భేటీ కానుంది. లోక్‌సభ ఎన్నికలపై ఈ మీటింగ్‌లో చర్చించనున్నారు. ఈ భేటీలో లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు కోసం అనుసరించా ల్సిన వ్యూహాలపై రాష్ట్ర నాయకత్వానికి కాంగ్రెస్ హైకమాండ్ దిశానిర్దేశం చేయనుంది. అందులో భాగంగా వివిధ రాష్ట్రాల సీఎంలు, పీసీసీ చీఫ్‌లతో అధిష్టానం సమావేశం కానుంది. ఈ భేటీలో పాల్గొనేందుకు రేవంత్ ఢిల్లీ వెళ్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు వైఎస్ షర్మిల సైతం హస్తినకు వెళుతున్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లిఖార్జున ఖర్గేతో భేటీ కానున్నారు. గురువారం వైఎస్సార్‌టీపీని కాంగ్రెస్‌లో విలీనం చేయనున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో రేవంత్ ఢిల్లీకి వెళుతుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మూడుసార్లు ఢిల్లీకి వెళ్లారు. గత ఢిల్లీ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా మోదీని కలిశారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో మర్యాదపూర్వకంగా మోదీని కలిశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, విభజన హామీలపై మోదీతో చర్చించారు. ఆ పర్యటన తర్వాత ఇప్పుడు మళ్లీ హస్తినకు రేవంత్ వెళుతున్నారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరనున్న క్రమంలో రేవంత్ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది.

## పార్లమెంట్‌లో తెలంగాణ గళం. బలం ఉండాల్సిందే

(మొదటి పేజి తరువాయి)

పేగులు తెగేదాక అవసరమైతే నిలబడాలి.. కలబడాలంటే కేంద్ర ప్రభుత్వంతో అది సాధ్యమయ్యేది బీఆర్ఎస్‌కే మాత్రమే. కాంగ్రెస్, బీజేపీతో ఎంత మాత్రం కాదు. తెలంగాణ ప్రయోజనాలకు శ్రీరామరక్ష బీఆర్ఎస్' అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు ఏకైక ప్రతినిధి బీఆర్ఎస్.. ఈ విషయంలో ఎవరికీ రెండో అభిప్రాయం ఉండాల్సిన అవసరం లేదు. గత పదేళ్ల కార్యాచరణ చూస్తే పార్లమెంట్ చూస్తే తెలంగాణ అనే మాట ప్రతి సమయంలో ప్రతిధ్వనించిందంటే.. దానికి బీఆర్ఎస్ ఎంపీలు. ఢిల్లీలో వాయిస్ అంటే బీఆర్ఎస్ అనే మాట అందరికీ తెలుసు. కాంగ్రెస్, బీజేపీ కానీ అన్ని రాష్ట్రాల్లో ఇదో రాష్ట్రంగా చూస్తాయి. కానీ, మాకు ఎపీ సెంటర్. మేం కూడా ఇతర రాష్ట్రాలకు విస్తరించాలని ఆకాంక్ష ఉన్నప్పటికీ మాకు ప్రధాన కేంద్రం హైదరాబాద్, తెలంగాణ. మా ప్రధాన ఎజెండానే తెలంగాణ కాబట్టి.. తెలంగాణ కోసం.. సమస్యలు, హక్కులు, వాటాల కోసం ప్రత్యేకంగా పోరాడగలిగేది.. బలంగా కృషి చేయగలిగేది బీఆర్ఎస్ మాత్రమే. అందుకే అంటున్న తెలంగాణ బలం, గళం, దళం బీఆర్ఎస్. అందుకే పార్లమెంట్‌లో ప్రశ్నించాలన్నా.. ఏ అంశంపై లేవనెత్తాలన్నా కేవలం అది చేయగలిగేది.. పోరాడగలిగేది బీఆర్ఎస్ మాత్రమే అనే మాటను రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ప్రతి రాష్ట్రానికి భారతదేశంలో ఓ ప్రత్యేకమైన రాజకీయ అస్థిత్వం ఉంటుంది. ప్రతి పార్టీకి ఓ ప్రత్యేకమైన అస్థిత్వం ఉంటుంది. ఆ రాష్ట్రానికి గుర్తింపును.. గౌరవాన్ని తెచ్చే లీడర్ ప్రతి రాష్ట్రానికి ఉంటారు. సొంత బలంతో, గట్టి గళంతో మాట్లాడే సత్తా ఉన్న నాయకులు భారతదేశంలో ప్రతి రాష్ట్రంలో ఉన్నారు. అలా ఉన్నప్పుడే ఆ రాష్ట్రానికి విలువ ఉంటుంది.

## అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్నాయి

న్యూఢిల్లీ,జనవరి3చమురు ధరల తగ్గిస్తారంటూ జరుగుతున్న ప్రచారంపై కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురీ స్పష్టత నిచ్చారు. సార్వత్రిక ఎన్నికల ముందు చమురు ధరలను కేంద్రం తగ్గిస్తుందంటూ వస్తున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. చమురు ధరల తగ్గింపుపై జరుగుతున్న ప్రచారం పూర్తిగా ఊహాజనితమన్నారు. చమురు ధరల తగ్గింపుపై ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో ఎలాంటి చర్చలూ జరగలేదని మంత్రి స్పష్టత నిచ్చారు. ఓ వైపు అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్నాయి, మరో వైపు సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతుండడంతో కేంద్రం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తుందంటూ వార్తలు వచ్చాయని మంత్రి హర్దీప్ సింగ్ తెలిపారు. లీటర్‌కు రూ.6 మేర తగ్గే అవకాశం ఉందని ప్రచారం జరిగిందని మంత్రి హర్దీప్ సింగ్ తెలిపారు. ఒకప్పటితో పోలిస్తే చమురు ధరలు గరిష్ఠాల నుంచి భారీగా తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఆ మేర వినియోగదారులకు ప్రయోజనాన్ని బదిలీ చేయాలని ప్రభుత్వం యోచిస్తోందంటూ వార్తలు వచ్చాయన్నారు. అయితే అలాంటిదేమీ లేదంటూ ఖండించారు. అంతర్జాతీయంగా చమురు ధరలు ఒడుదొడుకుల కారణంగా అటు అభివృద్ధి చెందిన, పొరుగు దేశాల్లో సైతం ధరలు అమాంతం పెరిగాయని మంత్రి హర్దీప్ సింగ్ పురీ అన్నారు. భారత్‌లో మాత్రం ధరలు స్థిరంగా ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. దక్షిణాసియా దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు 40-80 శాతం మేర పెరిగాయని మంత్రి హర్దీప్ సింగ్ అన్నారు. పశ్చిమ దేశాల్లోనూ ధరలు పెరిగాయని చెప్పారు. అదే సమయంలో భారత్‌లో 2021 నవంబర్, 2022 మే నెలలో రెండు సార్లు చమురు ధరలు తగ్గాయని మంత్రి గుర్తు చేశారు. భారత్ ప్రస్తుతం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు, ఎల్పీజీ దిగుమతిదారుగా ఉందని మంత్రి పురీ చెప్పారు. రిఫైనరీ, ఆటోమొబైల్, ఎల్ఎన్‌జీ దిగుమతిలో మార్కెట్ పరంగా నాలుగో స్థానంలో ఉందన్నారు.ప్రపంచ మార్కెట్‌లో ఎప్పుడికప్పుడు చమురు ధరలు తీవ్రమైన ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నాయని మంత్రి హర్దీప్ సింగ్ పేర్కొన్నారు. అలాంటి స్థితిలో ఏ ప్రభుత్వానికి అయినా చమురు ధరలు తగ్గించడం కష్టంతో కూడుకున్న వ్యవహారమని మంత్రి తెలిపారు. అయితే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో చమురు ధరల తగ్గింపుపై ఎలాంటి సంప్రదింపులూ జరగలేదని చెప్పారు

. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు లాభాలు ప్రకటించినప్పటికీ.. చమురు ధరలు గరిష్ఠంగా ఉన్న సమయంలో రిఫైనరీలు భారీ నష్టాలు చవిచూశాయన్న అంశాన్ని మంత్రి హర్దీప్ సింగ్ పురీ గుర్తుచేశారు.

## ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు



హైదరాబాదం,జనవరి3 కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా 6 గ్యారంటీలను అమలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా అభయహస్తం కింద తమ హామీలను, పథకాలను వందశాతం అమలు చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్ చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముషీరాబాద్ సర్కిల్ బోలక్ పూర్ వార్డులోని అంజుమన్ స్కూల్ లో బుధవారం నిర్వహించిన దరఖాస్తు స్వీకరణ కౌంటర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... జీహెచ్‌ఎంసీ వ్యాప్తంగా 10 లక్షల దరఖాస్తులను స్వీకరించామని తెలిపారు. ఇందులో ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పెన్షన్, మహాలక్ష్మి, సబ్సిడీ గ్యాస్ లకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయన్నారు. కాంగ్రెస్ గెలిచి నేటితో నెల రోజులు పూర్తయ్యాయని, ఈ సమయంలోనే ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలులోకి తెస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 45 గంటల్లో మహాలక్ష్మి పథకాన్ని అమల్లోకి తెచ్చి ఇప్పటి వరకు ఆరున్నర కోట్ల మంది ఉచిత ఆర్టీసీ ప్రయాణాన్ని వినియోగించుకున్నారు అని చెప్పారు. ప్రతి ఇంటి నుండి ఒక దరఖాస్తును స్వీకరిస్తున్నామని తెలిపారు. ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు ఇతర అంశాలు అయిన రేషన్ కార్డు, బస్తీ సమస్యల పై కూడా దరఖాస్తులు సమర్పించవచ్చు అన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో 150 వార్డులలో 600 కేంద్రాల్లో దరఖాస్తు స్వీకరణ కౌంటర్లు ఏర్పాటు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. స్థానికులకు అవసరం మేరకు మరిన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ముషీరాబాద్ సర్కిల్ బోలక్ పూర్ వార్డు పరిధిలో పద్మశాలి కాలనీ, డి.ఎస్.నగర్, ఎస్.బి.ఐ కాలనీ, దేవుని తోట వాంబాయి క్వార్టర్స్, మండి గల్లీ వరకు దరఖాస్తులు పూర్తి చేశారు. మిగిలిన పి అండ్ టి కాలనీ, సాయిబాబా నగర్ లలో 4, 5వ తేదీల్లో ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరిస్తామని చెప్పారు.

ప్రజా పాలనలో ఎటువంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి దరఖాస్తుదారుల తో మాట్లాడారు. మహిళలకు ప్రత్యేకంగా క్యూ లైన్లు, హెల్ప్ డెస్క్ లు, త్రాగునీరు ఇతర సదుపాయాలను పరిశీలించారు. ముషీరాబాద్ సర్కిల్ లోని బోలక్ పూర్, రాంనగర్, అడిక్ మెట్, కవాడిగూడ, గాంధీ నగర్, ముషీరాబాద్ లో దరఖాస్తుల స్వీకరణ సజావుగా సాగుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్, డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, స్పెషల్ ఆఫీసర్ వెంకటరామిరెడ్డి, ముషీరాబాద్ ఎమ్మార్వో లక్ష్మి, ఆర్డీఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


## ఏపీలో కుట్రలు, కుతంత్రాలు

(మొదటి పేజి తరువాయి)

మల్లిఖార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. అనంతరం ఆమెకు ఏపీ పీసీసీ పగ్గాలు అప్పగిస్తారని తెలుస్తోంది. షర్మిలతోపాటు ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కూడా హస్తం గూటికి చేరుతున్నారు. ఆయనతో పాటు వైసీపీ అసంతృప్త నేతలు సైతం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలుస్తోంది.వచ్చే ఎన్నికల్లో గెలుపు గుర్రాల వేటలో కొందరు సిట్టింగ్ ఎమ్మెల్యేలను పక్కన పెడుతున్నారు వైసీపీ అధినేత వైఎస్ జగన్. వారిలో కొందరు షర్మిల వెంట వచ్చేందుకు సిద్ధమవుతున్నారట. ఇదే ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ క్రమంలో కాకినాడలో ఫించన్ పెంపు కార్యక్రమంలో సీఎం జగన్ తన సోదరి షర్మల కాంగ్రెస్ చేరికను ఉద్దేశిస్తూ పరోక్షంగా సంచలన కామెంట్స్ చేశారు.వైసీపీ సర్కార్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూనే.. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం జగన్. రాబోయే రోజుల్లో ఏపీలో కుట్రలు, కుతంత్రాలు జరగుతాయన్నారు జగన్. అంతేకాదు.. కుటుంబాలను అడ్డగోలుగా చీల్చి రాజకీయాలకు వాడుకోబోతున్నారంటూ మండిపడ్డారు. పొత్తులు ఎక్కువగా పెట్టుకుంటారు.. కుటుంబాలను చీల్చుతారు.. అబద్దాలు చెబుతారు.. మోసాలు చేస్తారు.. ఏపీ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలంటూ జగన్ పిలుపునిచ్చారు. ఇదంతా చూస్తుంటే రాబోయే రోజుల్లో ఏపీ రాజకీయాలు రసవత్తరంగా మారే అవకాశాలు లేకపోలేదు.ఇంతటి హీటుపుట్టించే రాజకీయాల వేళ.. ఆసక్తికర సన్నివేశం కూడా ఆవిష్కృతం కాబోతోందిప్పుడు. త్వరలోనే జరగనున్న తన కుమారుడి పెళ్లికి సంబంధించి ఆహ్వానపత్రికతో .. అన్నయ్య జగన్ దగ్గరికి వెళ్లబోతున్నారు షర్మిల. చాలా రోజుల తర్వాత అన్నాచెల్లెలు కలువనుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. సోదరీసోదరుల మధ్య రాజకీయాలు చర్చకు వస్తాయా? కుటుంబవ్యవహారాల వరకే పరిమితమవుతారా? అనే చర్చ జరుగుతోంది.

## సైబర్ నేరగాళ్లకు చెక్..

### రూ.1100కోట్లు చేజారకుండా ఆపిన పోలీసులు



న్యూఢిల్లీ: గడిచిన ఏడాదిలో కేంద్ర ప్రభుత్వం సైబర్‌నేరగాళ్ల ఆట కట్టించింది. రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుని పెద్ద ఎత్తున సైబర్ నేరాలను అడ్డుకుంది.

సైబర్ నేరగాళ్లు కొట్టేయడానికి ప్రయత్నించిన రూ.1100 కోట్లను వారి ఖాతాల్లోకి వెళ్లకుండా చివరి నిమిషంలో సైబర్ క్రైమ్ పోలీసులు ఆపగలిగారు.

ఒక లక్ష జనాభాకుగాను గతేడాది అత్యధికంగా హర్యానాలో 381 సైబర్ క్రైమ్ నేరాలు రిపోర్ట్ అయ్యాయి. తెలంగాణలో 261, ఉత్తరాఖండ్ 243, గుజరాత్ 226, గోవాలో 166 కేసులు నమోదయ్యాయి. ఇక కేంద్ర పాలిత ప్రాంతాల్లో అత్యధికంగా ఢిల్లీలో లక్ష జనాభాకు 755 కేసులు, చండీగఢ్‌లో 432 కేసులు నమోదయ్యాయి. సైబర్ నేరగాళ్ల ఆట కట్టించడంలో భాగంగా సైబర్ నేరగాళ్లకు చెందిన 2,95,461 సిమ్ కార్డులను, 2810 వెబ్‌సైట్‌లు, 585 మొబైల్ యాప్‌లు,46,229 ఐఎంఈఐలను కేంద్ర హోం శాఖ బ్లాక్ చేసింది.

# వైఎస్సార్ పెన్షన్ కానుక ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.





నంద్యాల ప్రతినిధి. జనవరి 3. జనవాహిణి న్యూస్.రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ పెన్షన్ కానుక ఉత్సవాలు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ రవి చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నంద్యాల శాసనసభ్యులు శిల్పారవిరెడ్డి హాజరయ్యారు. రాష్ట్రంలోని అర్హులైన అవ్వాతాతలకు, అక్కాచెల్లెమ్మలకు, దివ్యాంగులకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ల ద్వారా పెన్షన్ ను లబ్ధిదారుల ఇళ్లకు చేరవేస్తూ వారి జీవితాలకు భరోసాగా నిలుస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి దశల వారిగా అర్హులైన అవ్వాతాతలకు, అక్కాచెల్లెమ్మలకు, దివ్యాగులకు పెన్షన్లు అందించడం జరుగుతుందన్నారు. నాడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్రలో ప్రత్యక్ష్యంగా అవ్వాతాతల, అక్కాచెల్లెమ్మల, దివ్యాగుల కష్టాలను, కడగండ్లను విని, చూసి వారి కన్నీళ్లను కష్టాలను తీరుస్తానని ఇచ్చిన హామీల మేరకు జగనన్న తూచాతప్పకుండా ఇచ్చిన మాటప్రకారం దశలవారిగా పెన్షన్ ను పెంచుతూ ఈ సంవత్సరం నుండి ప్రతి నెల 3వేల రూపాయలను లబ్ధిదారులు ఇళ్ల వద్దకు అందిస్తున్నారన్నారు. ఈ బృహత్తర కార్యక్రమం కేవలం అధికారం చేపట్టిన నాలుగునర సంవత్సరాల కాలంలో చేపట్టడం ఒక చారిత్రాత్మకం అన్నారు. అలాగే రాష్ట్రంలో నవరత్నాలను అమలు చేసి సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించారని తెలిపారు. ఇటువంటి మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో తనను ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మెప్మా అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# అర్హుల కోసమే ఆరు గ్యారంటీలు....

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తాం...

తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 3 (జనవాహిని న్యూస్):వికారాబాద్ నియోజకవర్గం మూడు వేల కోట్ల నిధులతో అభివృద్ధి చేసుకుందామని తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం బంట్వారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సభాపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందన్నారుపార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందే విధంగా ప్రభుత్వ కృషి చేస్తుందని ఆయన తెలిపారు. అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో సాధ్యమైనంత వరకు అర్హులైన ప్రతి ఒక్కరు ఆరవ తేదీ లోపల దరఖాస్తులు చేసుకోవాలని , ప్రస్తుతం అందుబాటులో లేని వారికి తిరిగి నాలుగు నెలల తర్వాత దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను అర్హులందరూ వినియోగించుకోవాలని సభాపతి ఈ సందర్భంగా తెలిపారు.లబ్ధిదారులకు నష్టం వాటిల్లకుండా గత ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను యధావిధిగా అందజేయడం జరుగుతుందని, మునుముందు లక్ష 116 తో పాటు తులం బంగారము లేదా లక్షా అరవై వేల రూపాయల చెక్కులను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆలంపల్లి లావణ్య శ్రీనివాస్, జెడ్పిటిసి కోటిపల్లి సంతోషా రాజు, ఎంపీపీలు ప్రభాకర్ , శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ పద్మ వెంకటేష్, తాసిల్దార్ ప్రవీణ్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలోని స్థానిక న్యూక్లియస్ జూనియర్ కాలేజీలో ఘనంగా సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు

- సావిత్రిబాయి పూలే జయంతి రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ప్రజా సంఘాల నేతల డిమాండ్.



నంద్యాల ప్రతినిధి. జనవరి 3. జనవాహిణి న్యూస్.మహిళల ఆశాజ్యోతి,ఈరోజు ఆడపిల్లలు చదువుకుంటున్నారంటే ఆ చదువుల తల్లి సావిత్రి భాయి పూలే గారి పోరాటమే నని, సావిత్రి భాయి పూలే గారి జీవిత చరిత్రను ప్రతి ఆడపిల్ల తెలుసుకోవాలనీ, చదువుల తల్లి సావిత్రి భాయి పూలే గారి 193వ జయంతి సందర్భంగా నంద్యాలలోని స్థానిక న్యూక్లియస్ జూనియర్ కాలేజీలో సావిత్రిభాయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. న్యూక్లియస్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ మురళీ,వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి,విద్యార్థినిలు,ప్రజా సంఘాల నేతలు సావిత్రిభాయి పూలే చిత్ర పటానికి ఘనంగా పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ (ఆర్వీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు రామినేని రాజునాయుడు,డెమొక్రటిక్ స్టూడెంట్స్-యూత్ అసోషియోషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్.రియాజ్,ఎన్.టీ.ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగసారి సుంకన్న , డీ.ఎస్.వై.ఏ కార్యదర్శి ఖాదర్ భాషా తదితరులు మాట్లాడుతూ విద్యార్థులు సావిత్రి భాయిపూలే గారు, మహాత్మా జ్యోతిబా పూలేల అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆలోచన విధానంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. చదువుల తల్లి సావిత్రిభాయిపూలే జయంతి రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. ఆ ఇద్దరు మహనీయుల త్యాగాలను స్మరించుకుని ఆ స్ఫూర్తితో ప్రతి బహుజన బిడ్డ మరియు విద్యార్థులు ముందుకు వెళ్లాలని వారు పిలుపునిచ్చారు.

# కాకనూరు శ్రీ శారద జ్ఞానపీఠం శ్రీశివబాల యోగేంద్ర స్వామివారికి అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థట్రస్ట్ ద్వార అందిన ఆహ్వాన పత్రిక.



నంద్యాల ప్రతినిధి. జనవరి 3. జనవాహిణి న్యూస్.నంద్యాల జిల్లా, బండి ఆత్మకూరు మండలం, కాకనూరు గ్రామంలో బుధవారం శ్రీ శారద జ్ఞానపీఠం శ్రీశ్రీశ్రీ శివబాల యోగేంద్ర స్వామి వారికి శ్రీరామ జన్మభూమి తీర్థట్రస్టు అయోధ్య నుండి స్వామివారికి ఆహ్వానం వచ్చింది. ఈ ఆహ్వానాన్ని శ్రీరామ జన్మభూమి తీర్థట్రస్టు పెద్దలు కమ్మయ్య గారు, రాంప్రసాద్ గారు, పుల్లయ్య గారు, మధుగారు కాకనూరు గ్రామం వెళ్లి వారికి అయోధ్య నుండి వచ్చిన ఆహ్వానపత్రం అందజేయడం జరిగింది. ఈ ఆహ్వాన పత్రాన్ని చూసి శ్రీశ్రీశ్రీ శివబాల యోగేంద్ర స్వామి వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇది కేవలం రాముని నిత్యము ఆరాధించడం వల్ల ఈ ప్రతిష్ట కార్యక్రమానికి రాముడు నుండి పిలుపు రావడం జరిగిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# 3కోట్ల 62 లక్షల వ్యయంతో నూతన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.





నంద్యాల ప్రతినిధి. జనవరి 3. జనవాహిణి న్యూస్.నంద్యాల పట్టణం ప్రథమనందీశ్వరస్వామి దేవస్థానం సమీపంలో బుధవారం 3కోట్ల 62 లక్షల వ్యయంతో నూతన 33/11 కేవీ విద్యుత్ సబ్టేషన్ ను ఎమ్మెల్యే శిల్పారని రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సబ్ స్టేషన్ ఏర్పాటు వల్ల పట్టణంలోని పలు వార్డులలో తరచుగా తలెత్తుతున్న విద్యుత్ అంతరాయాలను అధిగమించి నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించవచ్చుని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల పట్టణ జనాభా పెరుగుతున్న దృష్ట్యా విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన,అంతరాయం లేని విద్యుత్ సేవలను అందించేందుకు నూతనంగా 3కోట్ల 62లక్షల వ్యయంతో నూతన 33/11 కే సబ్ స్టేషన్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సబ్ స్టేషన్ ఏర్పాటు వల్ల పట్టణంలోని పలు వార్డులలో నాణ్యమైన విద్యుత్ సేవలను అందుకోవచ్చన్నారు. అలాగే నంద్యాల పట్టణంలోని వివిధ వార్డులలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా,వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్,పాంషావలి,ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళారెడ్డి,దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతా అమృతరాజ్,వార్డు కౌన్సిలర్ షేక్ సంజీదా,మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు,ఎలక్ట్రికల్ ఎస్ ఈ,ఈఈ రమణారెడ్డి ,ఏడీఏలు ,ఏఈలు, జేఈలు,వైఎస్సార్సీపీ నాయకులు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ సిబ్బంది ఎవరు విధులలో నిర్లక్ష్యం చేయ వద్దు

ఎలాంటి ఫైల్స్ పెండింగ్ లో పెట్టవద్దు

– జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి.




వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 3 (జనవాహిని న్యూస్):ఈ రోజు జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి డిపిఓ మరియు పోలీస్ కంట్రోల్ రూమ్ అధికారులతో సమావేశం అయి పలు ఫైల్స్ పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఎస్పీ మాట్లాడుతూ డిపిఓ సిబ్బంది సమయపాలన పాటించి ఎలాంటి ఫైల్స్ పెండింగ్ లో పెట్టవద్దు, ఏదైనా ముఖ్యమైన ఫైల్స్ విషయం లో ఉన్నత అధికారులతో సలహాలు, సూచనలు కచ్చితంగా పాటించాలి,పోలీస్ సిబ్బంది కి సంబందించిన ఎలాంటి పిర్యాదులు కూడా పెండింగ్ లో పెట్టవద్దు, వెంటనే వారి పిర్యాదులను పూర్తిచేయాలి అని డిపిఓ సిబ్బంది కి తెలిపినారు. అనంతరం కంట్రోల్ పోలీస్ అధికారులతో ఎస్పీ సమావేశం లో పాల్గొనడం జరిగింది.అనంతరం ఎస్పీ డిపిఓ కంట్రోల్ కు సంబంధించి ఫైల్స్ గురించి సిబ్బందికి అడిగి తెల్సుకున్నారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ. రవీందర్ రెడ్డి ఏవో, జోతిర్మనీ డిపిఓ , సూపరింటెండెంట్ లు, సీనియర్ అసిస్టెంట్ లు, జూనియర్ అసిస్టెంట్ లు, కంట్రోల్ రూమ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# దేశంలో అగ్రగామి సంస్థగా సింగరేణిని నిలుపుతాం

పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)

రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మరిన్ని కొత్త గనులు.. సంక్షేమం విస్తరణతన నియామకంపై రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్సింగరేణి భవన్, జనవరి 3, 2024తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి సంస్థకు ఛైర్మన్ మరియు ఎండీగా తనను నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ బుధవారం సింగరేణి భవన్ లో అధికారిక బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క ఆదేశం మేరకు సింగరేణి సంస్థను అన్ని రంగాల్లోనూ దేశంలో అగ్రగామి సంస్థగా నిలపడానికి కృషి చేస్తామని, కొత్త గనులను ప్రారంభించుకోవడంతోపాటు థర్మల్, సోలార్ విద్యుత్ ను మరింత విస్తరింపజేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలన్నింటికీ గరిష్ట విద్యుత్ వినియోగం ఉన్న సమయంలో కూడా ఏ మాత్రం బొగ్గు కొరత లేకుండా సరఫరా చేయడానికి సంసిద్ధమై ఉన్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక దిశా నిర్దేశం మేరకు కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేయనున్నామని, అలాగే రక్షణ పట్ల మరింత శ్రద్ధ వహిస్తూ ఖర్చుకు వెనకాడకుండా చర్యలు తీసుకోనున్నామని శ్రీ బలరామ్ తెలిపారు. సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు సమీప గ్రామాల అభివృద్ధిని కూడా ప్రాధాన్యత గల అంశంగా పరిగణిస్తూ సామాజిక బాధ్యత కార్యక్రమాలను విస్తృతపరచనున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో ప్రస్తుతం ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే గుర్తించి ఖాళీ లను భర్తీ చేస్తామన్నారు. సింగరేణి ఈ ఏడాదికి నిర్దేశించుకున్న 700 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించాలంటే ఉత్పాదకతను



పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యానికి సహకరించాలని కోరారు.బలరామ్కు అభినందనల వెల్లువ...బుధవారం సింగరేణి భవన్ లో ఛైర్మన్ మరియు ఎండీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ ఎన్.బలరామ్ కు అభినందలు వెల్లువెత్తాయి. సింగరేణి మాజీ డైరెక్టర్(ఫైనాన్స్, పర్సనల్ ) శ్రీ పవిత్రన్ కుమార్, ఐఆర్ఎస్, ఉత్తరప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి శ్రీ శ్రీనివాస్, సెంట్రల్ కోల్ ఫీల్డ్స్ ఛైర్మన్ మరియు కోలిండియా డైరెక్టర్ టెక్నికల్ శ్రీ బి.వీరారెడ్డి, సింగరేణి డైరెక్టర్లు శ్రీ ఎన్.వి.కె.శ్రీనివాస్(ఆపరేషన్స్), శ్రీ జి.వెంకటేశ్వరరెడ్డి(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఈడీ(కోల్ మూమెంట్) శ్రీ జె.అల్విన్, జీఎం(కో ఆర్డినేషన్) శ్రీ ఎం.సురేశ్, జీఎం సేఫ్టీ శ్రీ గురవయ్య, సింగరేణి అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్.వి.రాజశేఖరరావు, సింగరేణి అధికారులు, ఉద్యోగులు అభినందలు తెలియజేశారు.

# 24 గంటల్లో వైన్ షాప్ లో దొంగతనాలకు పాల్పడిన నిందితుల అరెస్టు

## నిందితులను పట్టుకోవడంలో నిఘా నేత్రల పాత్ర కీలకం

పెద్దపల్లి:రామగిరిబీ(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)

రామగుండం పోలీస్ కమిషనరేట్ రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని లద్నాపూర్ గ్రామంలోని మహాలక్ష్మి వైన్ షాప్ ఉదయం తేది 2-01-2024 రోజున వైన్ షాప్ తెరవడానికి చూసేసరికి తాళాలు పగలగొట్టి ఉండటం వెంకటేష్ అనే వ్యక్తి గమనించి సమాచారం ఇవ్వడంతో షాప్ వద్దకు వెళ్లి పార్టనర్స్ దాడి రజినీకాంత్, నాగరాజు లక్ష్మణ్, కుమార్ లు చూసే సరికి తాళం పగలగొట్టి ఉండడం గమనించి అనుమానం వచ్చి షాప్ తీసి చూడగా కౌంటర్లు మరి షాప్ లో ఉన్న వస్తువులు పడి ఉండి కౌంటర్ లో ఉన్న 98,000 రూపాయలు దొంగిలించి నారని దాడి రజనీకాంత్ ఫిర్యాదు చేయగా రామగిరి ఎస్సై రవి ప్రసాద్ గారు కేసు నమోదు చేసి నిందితులను పట్టుకోడానికి ప్రత్యేక టీం ఏర్పాటు చేసి ఆ చుట్టుపక్కల లో ఉన్న సీసీ కెమెరాలను ఫుటేజ్ లను సేకరించి నిందితులు ఉపయోగించిన ఆటో మరియు నిందితులను గుర్తించడం జరిగింది. వాటి ఆధారంగా నిందితులు ఈరోజు మరల మంథని వైపుకి వస్తున్నారని నమ్మదగిన సమాచారం పన్నూరు క్రాస్రోడ్ వద్ద వాహన తనిఖీ లు నిర్వహిస్తున్న సమయంలో నిందితులను పట్టుకోవడం జరిగింది. వారిని వెంటనే అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించి విచారించగా నేరం ఒప్పుకోవడం జరిగింది. ఈరోజు వారిని రిమాండ్కు పంపిస్తున్నట్టు మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు.

నిందితుల వివరాలు

1.సయ్యద్ శాఫీ ఉద్దీన్ %o/శీ% సయ్యద్ సమి ఉద్దీన్, ముస్లిం, పాన్ షాప్ వ్యాపారం, ముదిమ స్ట్రీట్, పెద్దపల్లి.

2.మైనర్

స్వాధీనం చేసుకొన్నా వాటి వివరాలు

1.98,000 నగదు



2.%ం 01 ఖదీ% 1000 ఆటో

వివరాల్లోకి వెళితే....

నిందితులు సయ్యద్ షఫీ ఉద్దీన్ పాన్ షాప్ వ్యాపారం, సమీర్ ఖాన్ ఆటో నడుపుతూ పెద్దపల్లి లో జీవిస్తుంటారు ఇద్దరు స్నేహితులు వారి వ్యాపారంలో వచ్చే డబ్బులు సరిపోక తక్కువ సమయంలో ఎలాగైనా డబ్బులు సులభంగా సంపాదించాలనే ఉద్దేశంతో ఇద్దరు తేది :01-01-2024 రాత్రి సమయంలో చుట్టుపక్కల గ్రామాల్లో ఏదైనా షాపులో దొంగతనం చేస్తే ఎవరికి దొరకమని అనుకోని రాత్రి 11:00 గంటల సమయంలో సమీర్ తెచ్చిన %ూ 01 ఖదీ% 1000 నెంబర్ గల ఆటో పెద్దపల్లి నుండి మంథని వైపు ఆటోలో వచ్చినారు. %బాూణచీూ్రాఖ=% ఓసిపి టు దగ్గరలో గల మహాలక్ష్మి వైన్స్ కనిపించగానే అక్కడ ఆగి తేదీ

:02-01-2024 నాడు సమయం అందుజా 2:30 గంటలకు ఎవరూ లేరని భావించి షేటర్ తాళం పగల కొట్టి అందులోకి ప్రవేశించి అందులో ఉన్న 98 వేల రూపాయల దొంగతనం చేసి ఇద్దరు ఆటోలు తిరిగి పెద్దపల్లి వెళ్ళినారు.నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై రవి ప్రసాద్ మరియు సిబ్బంది కిరణ్ సదానందం లను మంథని సిఐ సతీష్ గారు ప్రత్యేక అభినందించారు.

# హుస్నాబాద్ నియోజక వర్గం లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్ గారి పర్యటన షెడ్యూల్.



సిద్దిపేట:(జనవాహిణి బ్యూరో చిట్యాలబాబు )

హుస్నాబాద్ నియోజక వర్గం లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్ గారి పర్యటన షెడ్యూల్.

5-1-24, శుక్రవారం, ఉదయం 8గం.లకు ఎల్కతుర్తి మండల కేంద్రంలోనీ ఎస్ ఎం ఆర్ గార్డెన్స్ లో నాయకులు, కార్యకర్తలతో సమావేశం.5-1-24, శుక్రవారం, మధ్యాహ్నం 1 గం.లకు వెన్కేపల్లి - సైదాపూర్ మండల కేంద్రం లోని విశాల పరపతి సహకార సంఘం లో నాయకులు, కార్యకర్తలతో సమావేశం 6-1-24, శని వారం, ఉదయం 8గం.లకు చిగురు మామిడి మండల కేంద్రం లోని రాహుల్ కాలేజీ లో నాయకులు, కార్యకర్తలతో సమావేశం.

6-1-24, శనివారం, మధ్యాహ్నం 1 గం.లకు కోహెడ మండల కేంద్రం లోని లక్ష్మీ గార్డెన్స్ లో నాయకులు, కార్యకర్తలతో సమావేశం.

# ప్రజా పాలన పై సారథి కళాకారుల కళాజాత



హుస్నాబాద్ (జనవాహిణి రిపోర్టర్ దిలీప్)సిద్దిపేట జిల్లా కలెక్టర్ మరియు సమాచారం పౌర సంబధాల శాఖ అధికారి ఆదేశానుసారం సాంస్కృతిక సారథి కళాకారులు హుస్నాబాద్ మున్సిపాలిటీలోని 17 వ వార్డు లో ప్రజాపాలన పై పాటలు పాడుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా హాజరైన 17వ వార్డ్ కౌన్సిలర్ వల్లపు రాజు యాదవ్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. అర్హులైన ప్రతీ ఒక్కరు అభయహస్తం గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ భవాని రాజ్, అంగనివాడి టీచర్ .సుజాత,రజిత, కానిస్టేబుల్

. మయూరి, ట్రాన్స్ కో డిపార్ట్మెంట్ బి . సక్కు భాయి, 17వ వార్డ్ ఇంచార్జ్ అందె అజయ్ ప్రజా ప్రతినిధులు వార్డ్ ప్రజలు సాంస్కృతిక సారథి కళాకారులు మొగిలిపాక స్నేహ (టీం లీడర్), కందుకూరి శంకర్ బాబు, ఎనగందుల భాస్కర్, ఠాకూర్ మనోహర్ సింఘ్, పాతపల్లి సౌమ్య పాల్గొన్నారు.

# సావిత్రి బాయి పూలే, జయంతి ని జాతీయ మహిళ దినోత్సవం గా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

## - బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు,సిరిగాద సిద్దిరాములు,



కామారెడ్డి జనవరి 03 జనవాహిణి తెలంగాణ రాష్ట్ర కమిటీల పిలుపుమే రకు కామారెడ్డి జిల్లా కేంద్రం లో బిఎల్ఎఫ్, బిఎల్పి ,పార్టీ ల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ వద్ద గల సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలు వేసి మీవాళ్లు అర్పించారు. అనంతరం బి ఎల్ పి ,రాష్ట్ర,ప్రధాన కార్యదర్శి బిఎల్ఎఫ్,రాష్ట్ర,నాయకులు,సిరిగాద సిద్దిరాములు,మాట్లాడుతు.. భారతదేశ మొదటి మహిళా సంఘ సంస్కర్త మన దేశ మొదటి పంతులమ్మ, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అన్నారు. సమాజంలోని కులతత్వం లో పురుషాధిక్యత ధోరణికి వ్యతిరేకంగా పోరాడిన చదువుల తల్లి అన్నారు. చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు పీడత ప్రజలు, ముఖ్యంగా స్త్రీల అభివృద్ధికి కృషిచేసిన తొలి మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అన్నారు. స్త్రీల విముక్తి కోసం అహర్నిషాలు శ్రమించిన త్యాగశీలి అన్నారు. చిన్న వయస్సులోనే తన సౌఖ్యాలను వదులుకొని, శూద్రు బాలికలకు (దళిత బాలికలకు) పాఠశాలలు నడిపిన గొప్ప మాతృమూర్తి సావిత్రి పూలే అన్నారు. సావిత్రిబాయికి తన భర్త జాతిపిత మహాత్మ జ్యోతిరావు పూలే మొదటి గురువు అన్నారు. విద్య జ్ఞానం నేర్పి సామాజిక ఉపాధ్యాయురాలుగా తీర్చి దిద్ది 1847 నాటికి తన భర్తతో కలిసి శుద్ర కులాల బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాల ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఎఫ్,బిఎల్ పి, రాష్ట్ర సభ్యులు,యం, ఆంజనేయులు, వడ్ల సాయి కృష్ణ, జిల్లా నాయకులు,బిక్కనూర్, స్వామి, గంగా మణి,స్వప్న, మల,లక్ష్మీ, కిర్తణా,నవనిత,కర్రెవార్ నగేష్, గంగాధర్, చంద్ర కాంత్ రెడ్డి,నాంపల్లి, తలరి స్వామి,నందు,కూమర్ స్వామి,గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం




కామారెడ్డి జనవరి 03 జనవాహిణి బహుజన లెఫ్ట్-పార్టి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, కామారెడ్డి బిఎల్ టీయూ, కార్యాలయం లో బిఎల్ పి పార్టీ ,జిల్లా ముఖ్య కార్యకర్తల సమవేశం జిల్లా నాయకులు,వడ్ల సాయికృష్ణ అద్యక్షతన జరిగింది,ఈ సమ వేశం ముందుగా,ఇటీవల మృతి చెందిన,రామేశ్వర్ పల్లె, పూలే అంబేద్కర్ కాలనీ బిఎల్ పి పార్టి సభ్యులు, పార్టి తోలి అమరుడు దర్మారెడ్డి పోటోకు పూల మల వేసి రెండు నిమిషలు మౌనం పాటించడం జరిగింది. సమవేశం అనంతరం పార్టి సభ్యత్వ కార్యక్రమం బిఎల్ పి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్ సిద్దిరాములు మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతి బాపూలే, సావిత్రి బాయి, డాక్టర్ అంబేద్కర్, కారల్ మార్క్స్ లుఆంశించిన కుల వర్గ రహిత సమసమాజంలో భాగమైన లౌకిక ప్రజాస్వామ్య సోషలిస్ట్ బహుజన రాజ్యాధికార సాదనక్తై బిఎల్ పి, కృషి చేస్తుంది, అని అన్నారు,అనంతరం సిద్దిరాములు ఆద్వర్యంలో బహుజన లెఫ్ట్ పార్టీ,క్రీయశీల సభ్యత్వం, యం, ఆంజనేయులు, వడ్ల సాయి కృష్ణ, కర్రెవార్ నగేష్, గంగాధర్, చంద్ర కాంత్ రెడ్డి, తలరి స్వామి, కిర్తణా, గంగ మణి, మల,అవుసుల లక్ష్మీ, స్వప్న, నవనీత,స్వామి, నాంపల్లి, గురుమూర్తి, తదితరులు,క్రీయల శీల సభ్యత్వం తిసుకోవడం జరి గింది, ఈ సభ్యత్వ కార్యక్రమం జనవరి 15,వరకు ఉంటుంది, కామారెడ్డి జిల్లా ల్లో అన్ని మండల గ్రామాల్లో పూర్తి చేయాలని సిద్దిరాములు పిలుపునిచ్చారు

# కాంగ్రెస్ హయాంలో ఉద్యమకారులకుసమన్యాయం



పెద్దపల్లిరామగిరి: (జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించిందని తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి అన్నారు . బుధవారం మండలంలోని కల్వచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన అభయ హస్తం 6 గ్యారంటీలలో పాల్గొని తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని దరఖాస్తు చేసుకున్నాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏనాడు ఉద్యమకారులను పట్టించుకోలేదని, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించటంలో భాగంగా ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# సంగమేశ్వర్ లో ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్



కామారెడ్డి జనవరి 03 జనవాహిణి దోమకొండ మండలం సంగమేశ్వరం గ్రామంలో ప్రజా పాలన కాంగ్రెస్ అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి బుధవారం ముఖ్య అతిథిగా జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ పాల్గొని దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి రసీదులను వారికి అందజేశారు. ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారెంటీలు అమలును అర్హులైన పేదలకు పారదర్శకంగా అందించాలనే ఉద్దేశ్యంతో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నామని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు పది రోజులు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరేష్, వైస్ ఎంపీపీ పుట్ట బాపురెడ్డి, మండల ప్రత్యేక అధికారి భాగ్య లక్ష్మి , తహశీల్దార్ సంజయ్ రావు, ఏం పి ఒ తిరుపతి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రభాకర్ రెడ్డి, పంచాయితీ సెక్రటరీ రాహుల్ , ఆశ వర్కర్స్, సి ఎ లు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం పల్లిలో ప్రారంభమైన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ.



కామారెడ్డి జనవరి 03 జనవాహిణి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో భాగంగా ఈనెల 28 నుండి 6 వరకు ప్రతి గ్రామంలో షెడ్యూలు వారిగా ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరిస్తున్నారు ఈ సందర్భంగా మూడవ తారీకు బుధవారం దోమకొండ మండలం సీతారాం పల్లి గ్రామంలో సర్పంచ్ నాంపల్లి చేతుల మీదగా దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబ సభ్యులు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకాలు వర్తిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్నారెడ్డి , కార్యదర్శి అరుణ ,పాలకవర్గ సభ్యులు గంగమని సామి శైలజ లక్ష్మి , గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

# మద్యం ఈ విధంగా సేవిస్తే గుండె జబ్బులు రావటం?



జీవితంలో కొన్ని విషయాలు నాణానికి మరోవైపు అన్నట్లు ఉంటాయి. కొన్నిసార్లు ఒకే విషయంలో మంచి, చెడు ప్రభావాలు కూడా కనిపిస్తుంటాయి. ప్రజెంట్ ఒక సర్ప్రైజింగ్ స్టడీ కూడా అదే చెప్తోంది. ఏంటంటే.. ఆల్కహాల్ అనేది గుండె ఆరోగ్యంపై పాజిటివ్ అండ్ నెగెటివ్ ఇంపాక్ట్సును కలిగిస్తుందని బోస్టన్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు చెప్తున్నారు. మద్యం సేవించడంవల్ల కొన్ని జీవక్రియలు వాటి ఉనికిని బట్టి కార్డియో వాస్క్యులర్ హెల్త్ సానుకూల ప్రభావం చూపవచ్చునని వీరు గుర్తించారు. ఈ విషయాన్ని కనుగొనే క్రమంలో పరిశోధకులు 60 ఆల్కహాలిక్ – అసోసియేటెడ్ సర్క్యులేటింగ్ జీవక్రియలను అబ్జర్వ్ చేశారు. అయితే మితమైన స్థాయిలో మద్యపానం సేవించడం అనేది హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించగలదని ఈ సందర్భంగా కనుగొన్నారు. కాగా మరికొన్ని ఇటీవలి అధ్యయనాలు మాత్రం వాస్తవానికి మద్యం మొత్తానికే గుండె ఆరోగ్యానికి ప్రమాదకరమని హెచ్చరించాయి. మొత్తమ్మీద బోస్టన్ యూవర్సిటీ పరిశోధకులు 60 ఆల్కహాల్ కన్సప్షన్ రిలేటెడ్ జీవక్రియలను గమనించగా ఇందులో ఏడు సర్క్యులేటెడ్ జీవక్రియలు మద్యపానం, గుండె జబ్బుల మధ్య సంబంధాన్ని ప్రదర్శించాయి. మరో మూడు సర్క్యులేటెడ్ జీవక్రియలు ఇదే మద్యపాన పద్ధతితో పోల్చినప్పుడు హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తున్నట్లు వెల్లడైంది.

## క్షయ నిర్ధారణ పరీక్షల యంత్రాల తరలింపును ఆపాలి



భద్రాచలం,: భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లోని క్షయ నిర్ధారణ పరీక్షా యంత్రాలను గత ప్రభుత్వ నిర్ణయం మేరకు కొత్తగూడెం మెడికల్ కళాశాలకు తరలించడాన్ని తక్షణమే ఆపాలని సీపీఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో టీబీ హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అడిషనల్ డీఎంహెచ్ ఓ శ్రీనివాసరావుకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నరసారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాలకు కేంద్ర బిందువుగా ఉన్న భద్రాచలం ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో గిరిజన పేద ప్రజలకు టీబీ వైద్యం అందుబాటులోకి తేవడం కోసం నాటి ఎమ్మెల్యే కుంజా బుజ్జి కృషి ఫలితంగా టీబీ హాస్పిటల్ ను భద్రాచలంలో ఏర్పాటు చేశారని తెలిపారు. ఫలితంగా వేలాదిమంది క్షయ రోగులు పరీక్షలు నిర్వహించుకోవడంతో పాటు తగు వైద్యం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. నేడు టీబీ హాస్పిటల్ లోని పరీక్షా యంత్రాలను జిల్లా మెడికల్ హాస్పిటల్ కు తరలించాలని, గత ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరైనది కాదని అన్నారు.

# ఇక జన్యువులు ఆన్ అండ్ ఆఫ్..

జన్యుచికిత్సలో అమెరికా పరిశోధకుల పురోగతి..!



టెక్సాస్: జన్యుచికిత్సలో అమెరికా పరిశోధకులు పురోగతి సాధించారు. బేలర్ మెడిసిన్ కాలేజీ పరిశోధకులు జన్యు వ్యక్తీకరణను నియంత్రించే అధునాతన సాంకేతికతను రూపొందించారు. జన్యుచికిత్సలో జన్యువులు ఎక్కువ లేదా తక్కువ ఉండటం ఇప్పటివరకూ సమస్యాత్మకంగా మారింది.అయితే, పరిశోధకులు టెట్రాసైక్లిన్ అనే డ్రగ్‌ను ఉపయోగించి జన్యువులను నియంత్రిస్తూ ప్రొటీన్ ఉత్పత్తిని డీఫాల్ట్‌గా ఆగిపోయేలా చేశారు. ఈ విధానంలో అదనపు పాలి ఏ సిగ్నల్‌తో కూడిన ఆర్ఎన్ఏ ఉంటుంది. దీంతో లైట్ స్విచ్ఛ్ ఆఫ్, ఆన్ మాదిరిగా జన్యువులను కూడా ఎప్పుడంటే అప్పుడు నియంత్రించ వచ్చని పరిశోధకులు తెలిపారు.

## విద్య విద్యార్థులపై పనిభారం లేదు




ఆర్కేనగర్ పనిభారంతో వైద్య విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడుతు న్నారని జరుగుతున్న వదంతులను ఆపేయాలని ఆరోగ్యశాఖ మంత్రి మా. సుబ్రమణియన్ తెలిపారు. చెన్నై ప్యారిస్లోని ప్రభుత్వ దంత వైద్యకళాశాల, ఆస్పత్రిలో రూ.25.31 లక్షలతో ఏర్పాటు చేసిన వైద్య పరికరాలను ఆయన మంగళవారం అందుబాటులోకి తీసుకొచ్చారు. కార్యక్రమంలో మంత్రి శేఖర్ బాబు, ఆరోగ్యశాఖ కార్యదర్శి గగన్దీప్సింగ్బడీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మా. సుబ్రమణియన్ తంజావూర్ వైద్య విద్యార్థి మృతి గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. పనిభారంతో చనిపోయారనడంలో వాస్తవం లేదన్నారు. కరోనా జేఎన్ 1 వేరియంట్ ఆసియా, ఐరోపా దేశాలలో వ్యాప్తి చెందుతుందన్నారు. దీని ప్రభావం తక్కువగానే ఉందన్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని ఆస్పత్రుల్లో ఖాళీ పోస్టులను మూడు నెలల్లో భర్తీ చేస్తామన్నారు. పొంగల్ ముందు 1,021 మంది వైద్యులకు నియామకపత్రాలను ముఖ్యమంత్రి అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

## శ్రీకర హాస్పిటల్ లో దారుణం వైద్యం వికటించి వ్యక్తి మృతి?




మేడిపల్లి,:వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందిన ఘటన మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ శ్రీకార హాస్పిటల్లో జరిగింది. భార్య బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండమడుగు గ్రామం, బిబి నగర్కు చెందిన మండల వెంకటేష్ గౌడ్ (45), భార్య వైష్ణవి, వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వెంకటేష్ కొండమడుగులో ఓ ప్రయివేట్ పాఠశాలలో పనిచేస్తున్నాడు. గత నెల 30న వెంకటేష్కు యాక్సిడెంట్ అవ్వడంతో స్టార్ ఇన్సూరెన్స్ ఉందని పీర్జాదిగూడ శ్రీకార హాస్పిటల్కు వైద్యం కోసం తీసుకువచ్చారు. అడ్మిట్ చేసుకుని వైద్యులు చికిత్స నిర్వహించారు. అప్పటినుండే కోమాలో ఉండి మంగళవారం మాట్లాడడంతో బంధువులు ఊపిరి పీల్చుకున్నారు. అదే రోజు రాత్రి వెంకటేష్ మృతి చెందాడని హాస్పిటల్ సిబ్బంది తెలపడంతో ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ఎలా మృతి చెందారని బంధువులు హాస్పిటల్ వద్ద అందోళనకు దిగారు. యాజమాన్యం, వైద్యం అందించిన వైద్యులు వివరణ ఇవ్వాలని బంధువులు హాస్పిటల్ ముందు బైఠాయించారు. స్థానిక పోలీసులు చేరుకొని యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్నారని, తమకు న్యాయం చేయాలని బంధువులు కోరుతున్నారు.

# గుండె వైఫల్య బాధితుల్లో మరణం ముప్పు అంచనాకు 'స్కోర్'





దిల్లీ: గుండె వైఫల్యమున్న ఒక వ్యక్తికి మరణం ముప్పు ఎంతమేర పొంచి ఉందన్నది అంచనావేసే 'ప్రొటీన్ రిస్క్ స్కోర్ను అమెరికా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. తద్వారా సమస్య తీవ్రతను గుర్తించి, రోగులకు సకాలంలో వైద్యం చేయడానికి వీలవుతుందని వివరించారు. గుండె వైఫల్యం వల్ల మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయి. ప్రస్తుతం గుండె వైఫల్యానికి సంబంధించి జీవపరమైన సంక్లిష్టతను గ్రహించి, వాటి ఆధారంగా చికిత్స చేయడానికి మార్గాలు పరిమితంగా ఉన్నాయి. హై త్రోపుట్ ప్రొటియోమిక్స్ విధానంతో ఈ ముప్పును ముందుగానే అంచనావేయవచ్చు. ఇందులో భారీస్థాయిలో ప్రొటీన్ల వర్గీకరణ ఉంటుంది. అయితే ఈ విధానం ఆధారంగా రోగులకు చికిత్స చేయడానికి నిర్దిష్ట శాస్త్రీయ ఆధారాలు అవసరం. ఈ నేపథ్యంలో అమెరికాలోని నేషనల్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ శాస్త్రవేత్తలు ప్రొటీన్ రిస్క్ స్కోర్ను అభివృద్ధి చేశారు. గుండె వైఫల్య సమస్య ఉన్నవారిలో మరణం ముప్పును ఇది ముందుగానే అంచనావేస్తుంది. ఇందుకోసం 1,351 మందిలో 7,289 ప్లాస్మా ప్రొటీన్లను అధ్యయనం చేశారు. ఇందులో రిస్క్ స్కోర్ కోసం 38 ప్రత్యేక ప్రొటీన్లను ఎంపిక చేశారు. గుండె వైఫల్య సమస్య ముదిరిపోయినవారిని గుర్తించడంలో వైద్యులకు ఈ విధానం సాయపడుతుంది. తద్వారా వారికి గుండె మార్పిడి లేదా ఇతర చికిత్స మార్గాలను పరిశీలించడానికి వీలవుతుంది.

## కార్పొరేట్ ఆస్పత్రిలో కామాంధులు..

ఐసీయూలో ఉన్న డెంగ్యూ రోగిపై డాక్టర , స్వీపర్ అత్యాచారం ?..

గాంధీనగర్,: 19 ఏళ్ల డెంగ్యూ రోగిపై అత్యాచారం చేసిన కేసులో గాంధీనగర్ జిల్లా కోర్టు ఓ ఆసుపత్రి స్వీపర్‌కు ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. 19 ఏళ్ల డెంగ్యూ రోగిపై అత్యాచారం చేసిన కేసులో గాంధీనగర్ జిల్లా కోర్టు అపోలో ఆసుపత్రి స్వీపర్‌కు ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. దోషికి రూ.2000 జరిమానా విధించిన కోర్టు బాధితురాలికి రూ.20వేలు పరిహారం చెల్లించాలని ఆదేశించింది.

అత్యాచారం కేసులో అభియోగాలు మోపిన పాకిస్థానీ వైద్యుడు బెయిల్‌పై విడుదలై పరారీలో ఉన్నాడు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో పాకిస్థాన్‌కు చెందిన వైద్యులను అక్రమంగా నియమించుకోవడంపై ఈ ఘటన ఆందోళన రేకెత్తించింది. 2016 సెప్టెంబర్‌లో ఈ ఘటన చోటు చేసుకోగా 2024లో కోర్టు తీర్పు వెలువరించింది. అత్యాచారం అభియోగం మోపబడిన ఒక పాకిస్తానీ వైద్యుడు, విచారణ సమయంలో బెయిల్‌పై విడుదలై పరారీలో ఉన్నాడు. క్రిమినల్ ప్రొసీడింగ్‌లకు ఎప్పుడూ హాజరు కాలేదు. చంద్రకాంత్ వంకర్ అనే స్వీపర్ రోగిపై రెండుసార్లు అత్యాచారం చేశాడని, పాకిస్థాన్‌లోని ఉమర్‌కోట్‌కు చెందిన డాక్టర్ రమేష్ చౌహాన్ ఒకసారి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడని ఆరోపించారు.

ఆమె ఫిర్యాదు మేరకు అదాలజ్ పోలీసులు ఇద్దరిపై కేసు నమోదు చేశారు. బాధితురాలు ఎస్సీ/ఎస్టీ వర్గానికి చెందినందున అట్రాసిటీ చట్టంలోని నిబంధనలు కూడా ఉపయోగించబడ్డాయి. అహ్మదాబాద్ నగరానికి నివాస అనుమతిని కలిగి ఉన్న డాక్టర్, కానీ గాంధీనగర్ జిల్లాలోని ఆసుపత్రిలో అనధికారికంగా నియమించబడ్డారని ఆరోపిస్తూ, విదేశీయుల చట్టం కింద కూడా కేసు నమోదు చేయబడింది. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అక్రమంగా పాకిస్థానీ సంతతికి చెందిన వైద్యులను నియమించడంపై ఈ సంఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. పాకిస్తాన్ నుండి మెడిసిన్ డిగ్రీలు పొందినప్పటికీ భారతదేశంలో ప్రాక్టీస్ చేయడానికి అర్హత లేని చాలా మంది వైద్యుల తొలగింపుకు దారితీసింది. డాక్టర్ చౌహాన్ కూడా ఆసుపత్రికి రాజీనామా చేయాల్సి వచ్చింది. బెయిల్ మంజూరై విచారణకు హాజరుకాకపోవడంతో అదృశ్యమైనందున కోర్టు అతడిని పరారీలో ఉన్నట్లు ప్రకటించింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రితేష్ వ్యాస్ 23 మంది సాక్షులను విచారించారు. 35 డాక్యుమెంటరీ సాక్ష్యాలను కోర్టుకు అందించారు. రోగిని మత్తులో ఉంచి, ఆమె చేతులు మంచానికి కట్టివేసి అత్యాచారానికి పాల్పడినట్లు తెలిసింది. అదనపు సెషన్స్ జడ్జి %ణ ఖ% సోనీ ఇది ఘోరమైన నేరమని, కార్పొరేట్ ఆసుపత్రి పై రోగికి ఉన్న నమ్మకాన్ని వమ్ము చేశారని అన్నారు.

# ఎండ అరుదైన శస్త్ర చికిత్స

ఉత్తర తెలంగాణలో ప్రధాన పట్టణమైన కరీంనగర్ జిల్లా కేంద్రంలో గల అపోలో రీచ్ హాస్పిటల్ మరొకసారి అరుదైన శస్త్ర చికిత్సలకు వేదికగా మారింది. వివరాలలోకి వెళితే మల్యాల మండలానికి చెందిన పోచంపల్లి రాజ మల్లయ్య (68) అనే వృద్ధుడు గత కొంతకాలంగా ఛాతిలో నొప్పితో పాటు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురవుతున్న సందర్భంగా అపోలో రీచ్ హాస్పిటల్ కరీంనగర్ లోని కార్డియో తురాసిక్ అండ్ వాస్కులర్ సర్జన్ డాక్టర్ సంతోష్ దంగేటి ని సంప్రదించగా.. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం తన గుండెలోని ప్రధాన రక్తనాళాలు పూర్తిగా మూసుకుపోవడం జరిగిందని పి.టి.సి.ఏ, స్టెంటింగ్ ద్వారా ఫలితాలు అంతగా ఆశాజనకంగా ఉండవని ఓపెన్ హార్ట్ సర్జరీ అనగా సి.ఏ.బి.జి. సిఫార్సు చేయడం జరిగింది. రోగి వయస్సును దృష్టిలో ఉంచుకొని మొదట కుటుంబ సభ్యులు సి.ఏ.బి.జి లాంటి పెద్ద సర్జరీలకు, రోగి ఛాతిని పూర్తిగా కత్తిరించి, తెరిచి గుండెపై నిర్వహించే బైపాస్ గ్రాఫ్టింగ్ కు గల కొన్ని అనివార్యమైన దుష్పరిణామాలు వైద్య పరంగా ఉన్న ఎడల రోగికి కుటుంబ సభ్యులు సుముఖత ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించడానికి తెలుపలేదు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ దంగేటి మిక్స్ (మినిమల్ ఇన్వాసివ్ కార్డుయో తురాసిక్ సర్జరీ) ద్వారా చాతిపై చిన్నపాటి కోతతో శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహిం చడం జరిగింది. గత నెల 28న శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించగా.. రోగి పూర్తిగా కోలుకోవడంతో ఇవాళ డిశ్చార్జ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సి.టీ.వీ.ఎస్ అండ్ మిక్స్ సర్జన్ డాక్టర్ సంతోష్ మాట్లాడుతూ.. హైదరాబాద్ లాంటి ప్రధాన పట్టణాలకే పరిమితమైన, దేశవ్యాప్తంగా అతికొద్ది మంది మాత్రమే నిర్వహించగలిగిన మిక్స్ టెక్నిక్ ద్వారా సీఏబీజీ కరీంనగర్ లాంటి రెండవ తరగతి పట్టణాల్లో కూడా అపోలో రీచ్ హాస్పిటల్ వారు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని



హాస్పిటల్ పరిపాలకులు డాక్టర్ నాగ సతీష్ మాట్లాడుతూ%ాా% గుండె వైద్యానికి సంబంధించి ఉత్తర తెలంగాణలో అగ్రగామి అయిన అపోలో రిచ్ హాస్పిటల్ కాలం,
సాంకేతికతతో పోటీపడుతూ ఎప్పటికప్పుడు అత్యున్నత వైద్య విధానాలు, రోగికి ఆర్థికంగా అందుబాటులోకి ఉంచడం జరుగుతుందని తెలియజేశారు.

# సుఫారి రాజకీయాలు మానుకోండి

## మీడియా సమావేశంలో శ్యాంసుందర్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ జనవరి 3కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ రాజకీయాలు షాద్ నగర్ చేరుకున్నాయి. నాటకీయ పరిణామాల మధ్య జరుగుతున్న ఈ రాజకీయాలు ఇరువర్గాల మధ్య మాటల యుద్ధానికి దారి తీసాయి. ఇటీవల జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు కొంతమంది ఆ జిల్లా కలెక్టర్ ను కలిసి మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాల్సిందిగా ఫిర్యాదు చేశారు. నాటకీయా పరిణామాల మధ్య కొంతమంది కౌన్సిలర్లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తమను ప్రలోభాలకు గురి చేస్తున్నారని, హైదరాబాదులో క్యాంప్ ఏర్పాటు చేసుకొని ఉండగా కౌశిక్ రెడ్డి వర్గీయులు తమను వెంటాడుతున్నారని చెప్పి షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఆశ్రయం కోరగా కొత్తూరు శివారులోని ఫామ్ హౌస్ లో ఆశ్రయం కల్పించారు. అయినా సరే బి ఆర్ ఎస్ నాయకులు కొంతమంది అర్ధరాత్రి వచ్చి దాడి చేయడానికి ప్రయత్నించగా కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో స్థానిక పార్టీల ఇరువర్గ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, రవి తమ పార్టీలకు మద్దతుగా అక్కడికి చేరుకుని వాగ్వాదానికి దిగారు. అనంతరం టిఆర్ఎస్ నాయకుల దౌర్జన్యాని ఖండిస్తూ కాంగ్రెస్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ అర్ధరాత్రి దౌర్జన్యానికి దిగింది బిఆర్ఎస్ నాయకులని, తమ పార్టీ నాయకులు ఆశ్రయం కల్పించాలని కోరుతూ తమ వద్దకు వచ్చినప్పుడు ఆశ్రయం కల్పించామని, అర్ధరాత్రి దౌర్జన్యంగా కౌన్సిలర్లను కలవబెట్టి ఎత్తుకెళ్లడానికి ప్రయత్నించింది కౌశిక్ రెడ్డి వర్గీయులని, అంతేకానీ సుపారి తీసుకొని మీలాగా పనులు చేసే దౌర్భాగ్యం మాకు లేదని స్థానిక మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి చరిత్ర ఎంతో హుజూర్నగర్ ప్రజలకు తెలుసని,

చావు నాటకాలు ఆడి గెలిచిన చరిత్ర మీదనీ అర్ధరాత్రి వచ్చి దౌర్జన్యంగా దాడి చేసి అప్రజా స్వామికంగా వ్యవహరించింది నువ్వని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘు అన్నారు. నీకు ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే మీ కౌన్సిలర్లు ఈ ఫామ్ హౌస్ లో ఉండి ఉంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరేవాడివని అన్నారు.

# ఎమ్మెల్యే సొంత నిధులతో జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం

-జడ్చర్ల నియోజకవర్గం విద్యా, వైద్య రంగాలలో ముందంజలో ఉండాలని నా సంకల్పం.

-నియోజకవర్గంలోని ఐదు కళాశాలలో సుమారు 1300 మంది విద్యార్థులకు సౌకర్యం.

- నవాబ్ పేట్ మండలంలోని యన్మన్ గండ్ల జూనియర్ కళాశాలలో ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి
- మధ్యాహ్న భోజన కార్యక్రమం ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేసిన కళాశాల యజమాన్యం, విద్యార్థులు






జడ్చర్ల జనవరి 3 జడ్చర్ల నియోజకవర్గంలోని ఐదు ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో చదువుతున్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు కుటుంబ పరిస్థితులు ,ఆర్థిక ఇబ్బందుల వల్ల మధ్యాహ్న భోజనం తెచ్చుకోలేక మరియు కళాశాలకు సక్రమంగా హాజరు కావడం లేదు.ఇట్టి విషయాన్ని గుర్తించిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి నియోజకవర్గంలోని ఐదు కాలేజీల్లో చదువుతున్న సుమారు 1300 మంది విద్యార్థుల ఆకలి తీర్చడం కొరకు బుధవారం రోజు నవాబ్ పేట్ మండలంలోని యన్మన్ గండ్ల జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే సొంత నిధులతో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భోజనం వడ్డించారు.ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో మౌళిక వసతులకు సంబంధించి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.కళాశాలలో ఉపాధ్యాయులు బోధిస్తున్న విద్యాభ్యాసాన్ని సక్రమంగా అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు.నా రాజకీయ గురువు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి చెప్పినారు జడ్చర్ల నియోజకవర్గం విద్య, వైద్యం లో రంగాలలో ముందంజలో ఉంచాలని అన్నారు.అయనను ఆదర్శంగా తీసుకుని ఈ మధ్యాహ్న బోజన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నమన్నారు.మన జడ్చర్ల నియోజకవర్గం నుంచి ఎక్కువ శాతం ఐఏఎస్, ఐపీఎస్ ఉన్నత స్థాయి రంగాల్లో విద్యార్థులు ఉండాలనేదే నా యొక్క ఆకాంక్ష అని తెలిపారు.కళాశాల మధ్యాహ్నం భోజనం కార్యక్రమం పట్ల కళాశాల యజమాన్యం, విద్యార్థులు వర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కళాశాల యజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆడకూతరు పెండ్లికి అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం



జడ్చర్ల జనవరి 3 జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలంలోని రంగారెడ్డి గూడ గ్రామనికి చెందిన బోయ ఆంజనేయులు కూతురు బోయ పూజిత వివాహానికి 10,000/- రూపాయలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అందించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత శ్రీ చింపోడ్ అభిమన్యు రెడ్డి.ఈ కార్యక్రమంలో శ్రీను, యాదగిరి, వెంకటేష్, రవి, ప్రశాంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాహయం



జడ్చర్ల జనవరి 3 జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలనికి చెందిన పాలెం గోని పద్మ(42) అకస్మాత్తుగా హార్ట్ఎటాక్ తో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చింపోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ హన్మగళ్ళ నరసింహులు, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాచమళ్ల యాదగిరి, ఏఎంసి డైరెక్టర్ అల్లే తిరుపతయ్య, పల్లె తిరుపతయ్య, హన్మగల్ల బాల్రాజ్, అల్లే మల్లేష్ గ్రామస్తులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామసభలో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే వాటిక శ్రీహరి

మక్తల్: జనవరి 3 నియోజకవర్గం పరిధిలోన అమరచింత మండలం లోని నాగల్ కద్మూర్ గ్రామంలో ప్రజా పాలన ,గ్రామ సభలో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి , టీపీసిసి కల్లు గీత సెల్ రాష్ట్ర చేర్మెన్ కేశం నాగరాజు గౌడ్మక్తల్ నియోజకవర్గం అమరచింత మండలం నాగల్ కద్మూర్ గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి , టీపీసిసి కల్లు గీత సెల్ రాష్ట్ర చేర్మెన్ కేశం నాగరాజు గౌడ్ ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రజలఆకాంక్షలకనుగుణంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని అన్నారు. రాజకీయాలు, అక్రమాలకు చోటు లేకుండా ప్రజా పాలనలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు.

## సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా త్రపటానికి పూలమాలలు వేసిన బిఎస్పి నాయకులు

శ్రీరంగాపురం మండలం జనవరి 3
వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండల కేంద్రంలో ఈరోజు సావిత్రిబాయి పూలే 193 వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.

ఈరోజు భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు మాత శ్రీ సావిత్రిబాయి పూలే193 జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాసులు గారి ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాత శ్రీ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలంకరణతో ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బహుజన సమాజ్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు శ్రీరంగాపూర్ ఎంపిటిసి గూడెం ఎల్ల స్వామి గారు మరియు గుడిసె ధర్మ బహుజన సమాజ్ పార్టీ శ్రీరంగాపూర్ మండల ఉపాధ్యక్షులు జె.రాముడు, ఆర్ పి బిసన్న ,శ్రీరాములు నాగసానిపల్లి ,లక్ష్మణ్ ,రవిశంకర్ హాస్టల్ బాలస్వామి, వంశి కుమార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ కార్యదర్శి ఆశన్న మరియు విద్యార్థులు మహిళలు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## ప్రలోభ రాజకీయాలు మానుకోవాలి




రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ జనవరి 3
కొత్తూరు మండలం జేపీ దర్గా పరిధిలో స్థానికంగా కలకలం రేపిన ఘటన వివరాల్లోకి వెళితే, జమ్మికుంట మున్సిపల్ అవిశ్వాస తీర్మానం విషయంలో జమ్మికుంట కౌన్సిలర్లను పొన్నగంటి మల్లయ్య అనే కౌన్సిలర్, జేపీ దర్గా పరిధిలోని ఒక రిసార్ట్లో దాచి ఉంచినట్టుగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు ఆరోపించాడు. వారిని మొబైల్ లొకేషన్ ద్వారా గుర్తించి ఆ చోటికి చేరుకున్న రాజేశ్వర్ రావు మరియు వారి వేంట ఉన్న వారిని స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు చేసారని ఆరోపించారు. దాడి విషయం తెలుసుకున్న వెంటనే స్థానిక మాజీ ఎమ్మెల్యే అంజయ్య, ఈట గణేష్ మరియు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తదితరులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ శ్యాంసుందర్ రెడ్డి అనే వ్యక్తి మాపై దాడి చేశాడని ఇటువంటి చర్యలు హేయమని అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ పొన్నగంటి మల్లయ్య మరియు శ్యాంసుందర్ రెడ్డి తదితరులను వెంటనే అరెస్టు చేయాలని లేనియెడల తీవ్ర పరిణామలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజా పాలన అంటే ఇదేనా ముఖ్యమంత్రి స్థానిక జిల్లాలో ఇట్లాంటి పరిస్థితులు మంచిది కాదన్నాడు. స్థానిక మాజీ ఎమ్మెల్యే అంజయ్య మాట్లాడుతూ ఇది మంచి సంప్రదాయం కాదు వారు ఒక హొటల్ దగ్గర భోజనం చేస్తున్నప్పుడు వారి మీద పడి దాడి చేయడం అవసరం ఏముందని, సుపారీలు ఇచ్చి మల్లయ్య ఎంతమందిని చంపిస్తారని ప్రశ్నించారు.

# ప్రజాపాలన లో నేడు 4వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లా లో నిర్వహించే సభలు

గద్వాల డిసెంబర్ 3:- ప్రజాపాలన లో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా లో నేడు 4వ తేదీన నిర్వహించే సభలు

మండలాల వివరాలు:-

కేటిదోడ్డి:- తూర్పుతాండ, సుల్తానపురం, సోంపురం, కెట్టిదొడ్డి

ధరూర్ :- కోత్త పాలెం, కోతులగిద్ద, వామన్ పల్లి, గుడెందోడ్డి

గట్టు :- సల్కాపురం, తుమ్మలపల్లి, ముచ్చోనిపల్లి, తారపురం

గద్వాల :- అనంతపురం, పూడురు

మల్దకల్ :- బిజ్జారం, మద్దెలబండ

ఎర్రవల్లి :- జింకలపల్లి, బోచ్చు వీరాపురం

ఇటిక్యాల :- మునగాల, మొగిలిరావులచెర్వు

ఉండవల్లి :- చిన్న ఆముదాలపాడు, బోంకూర్

అలంపూర్ :- సింగవరం-1, సింగవరం-2, లింగన్ వాయి

మానవపాడు :- కోర్విపాడు, పల్లెపాడు, చండూర్

వడెపల్లి:- తిమ్మాజిపల్లి, వేంకట్రామనగర్

రాజోలి :- రాజోలి

ఐజ :- ఈడిగోనిపల్లి, ఉత్తనూర్, రాజాపురం, బైనంపల్లి

మున్సిపాలిటీ వివరాలు:-

గద్వాల మున్సిపాలిటీ :- 24,25,26,27,28 వ వార్డులు

అలంపూర్ మున్సిపాలిటీ :- 10వ వార్డు

## కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులకు నిరవధిక సమ్మెకు జనసేన పార్టీ మద్దతు



పిఠాపురం, జనవరి 3 : పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పిఠాపురం పారిశుద్ధ్య కార్మికులు మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా వైసీపీ ప్రభుత్వం సిఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల హక్కులకై నిరవధిక సమ్మె చేస్తున్నారు. వారికి మద్దతుగా పిఠాపురం జనసేన పార్టీ పి.ఎస్.ఎన్.మూర్తి టీం మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు పిఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ వారికి జనసేన పార్టీ ఎప్పుడు మద్దతుగా ఉంటుందని హామీ ఇచ్చారు. మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులు కరోనా సమయంలో ఎంతోసేవనందించారని, కానీ వారికి ఇవ్వాల్సిన కనీస అవసరాలు కూడా ఈ ప్రభుత్వం తీర్చడం లేదని, వెంటనే వారి డిమాండ్లు తీర్చలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిండి శ్రీను, కర్రి కాశి, కసిరెడ్డి నాగేశ్వరరావు, పెదిరెడ్ల భీమేశ్వరరావు, ముప్పన రత్నం, పెంకే జగదీష్, నామా సాయి, నామా శ్రీకాంత్, విగ్నేష్, బెజవాడ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ తెలుగు మహాసభలకు గౌరీ నాయుడికి ఆహ్వానం



పిఠాపురం, జనవరి 3 : ఆంధ్ర సారస్వత పరిషత్ మరియు చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో జనవరి 5, 6, 7 తేదీలలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు మహాసభలకు పిఠాపురం పట్టణానికి చెందిన యువ రచయిత, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ కిలారి గౌరీ నాయుడుకి ఆహ్వానం అందింది. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, తెలుగు మహాసభల సంచాలకులు కొత్తగూడెం రాజేష్ ఆహ్వానించినట్లు గౌరీనాయుడు తెలిపారు. రెండవ రోజు నిర్వహిస్తున్న సాహితీరంగ ప్రతినిధుల సదస్సులో పాల్గొని కవితా పఠనం, అంతర్జాల సాహిత్య పత్రికలు-సాహిత్య కృషి అనే అంశంపై ప్రసంగిస్తారు. సాహిత్య, సంగీత, సాంస్కృతిక, కళా రంగాల్లో గౌరీ నాయుడు చేస్తున్న కృషికి గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా కవులు, రచయితలు, సాహితీ మిత్రులు, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు గౌరీనాయుడుకి అభినందనలు తెలిపారు.




## వరుసగా రెండోరోజు నష్టాల్లో ముగిసిన మార్కెట్లు..

534 పాయింట్లు పతనమైన సెన్సెక్స్..!

ఎ దేశీయ బెంచ్ మార్క్ సూచీలు బుధవారం నష్టాల్లో ముగిశాయి. సూచీలు గరిష్ఠానికి చేరుకోగా మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు.దీనికి తోడు అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల నేపథ్యంలో మార్కెట్లు వరుసగా రెండోరోజు నష్టపోయాయి. ఉదయం 71,832.62 పాయింట్ల వద్ద నష్టాలతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత ఏ దశలోనూ కోలుకోలేదు. ఇంట్రాడేలో 71,862 పాయింట్ల వరకు చేరినా.. చివరకు 535.88 పాయింట్ల నష్టంతో 71,356.60 వద్ద స్థిరపడింది.నిఫ్టీ 148.45 పాయింట్ల నష్టంతో 21,517.35 వద్ద ముగిసింది. మరో వైపు సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో అదానీ గ్రూప్ షేర్లు లాభాల్లో కొనసాగాయి. బుధవారం ట్రేడింగ్‌లో దాదాపు



1,917 షేర్లు పెరగ్గా.. 1,390 షేర్లు పతనమయ్యాయి. మరో 79 షేర్లు మాత్రం మారలేదు.

## పెట్టుబడి పెట్టడంలో నైపుణ్యం కలిగి ఉండాలి..

సిధవేలాయుతం

హైదరాబాద్ : ఎవరైనా పెట్టుబడి పెట్టడంలో నైపుణ్యం కలిగి ఉంటే, అతను/ఆమె ఖచ్చితంగా ఐక్యూ, లెక్కలు వేయడంలో కూడా మంచి నైపుణ్యంతో ఉంటారని చాలా మంది నమ్ముతారని ఆలిస్ బ్లూ సీఈఓ %ఽ% వ్యవస్థాపకుడు సిధవేలాయుతం అన్నారు.

దీనికి విరుద్ధంగా ఈ ప్రపంచంలో సగటు ఐక్యూ ఉన్న పెట్టుబడిదారులు సైతం తమ మనసును నియంత్రించడం, సరైన సమయంలో హేతుబద్ధమైన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా అసాధారణ రాబడిని, సంపదను సృష్టించారన్నారు. మార్కెట్ పతనం సమయంలో పెట్టుబడిదారుడి ఆలోచనలు సరైన దిశలో సాగవన్నారు. సాధారణంగా ఈ పరిస్థితిలో పెట్టుబడిదారులు భయాందోళనలకు గురవుతారన్నారు. పతనానికి అసలు కారణాన్ని అర్థం చేసుకోకుండా తమ పెట్టుబడులను ఉపసంహరించటం చేస్తారన్నారు. మరోవైపు, చాలా మంది తెలివైన పెట్టుబడిదారులు చాలా ఆకర్షణీయమైన వాల్యుయేషన్‌తో ఎక్కువ కొనుగోలు చేసే అవకాశంగా దీనిని చూస్తారన్నారు.ఒక ప్రసిద్ధ సామెత ఉందని, ప్రజలు భయపడినప్పుడు "కొనండి " వారు అత్యాశతో ఉన్నప్పుడు "అమ్మండి". ఇప్పుడు ఎక్కువ మంది పెట్టుబడిదారులలో తీవ్ర ఆశావాదం ఉందన్నారు. ఇక్కడ వడ్డీ రేటు త్వరలో గరిష్ట స్థాయికి చేరుతుందని అందరూ ఆశిస్తున్నారన్నారు. స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు గరిష్ట స్థాయిని తాకడంతో పాటు మార్కెట్ దాదాపు ప్రతిరోజూ ఆల్-టైమ్ గరిష్టాలను తాకుతున్న పరిస్థితికి దారితీసిందన్నారు. దీర్ఘకాలిక పెట్టుబడిదారుగా, అతని/ఆమె మనస్సులో ఎల్లప్పుడూ భద్రత మార్జిన్ ఉండాలన్నారు. ఇది ప్రస్తుత మార్కెట్ ధర, స్టాక్ అంతర్గత విలువ మధ్య వ్యత్యాసమన్నారు. మార్కెట్ పతనం జరుగుతున్నట్లు మీరు చూస్తే, ప్రస్తుత మార్కెట్ ధర, నిజమైన అంతర్గత విలువ మధ్య వ్యత్యాసాన్ని స్పష్టంగా చూడాలన్నారు. నిజానికి, హేతుబద్ధమైన పెట్టుబడిదారులు ఆ సమయంలో స్టాక్‌లు చాలా తక్కువగా ఉన్నందున ఈ అవకాశాల కోసం ఎక్కువ కొనుగోలు చేయడానికి వేచి ఉంటారన్నారు. అదనంగా చాలా మంది మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టర్లు తమ మ్యూచువల్ ఫండ్ రాబడులను

## భారతీయ ఐటీ కంపెనీ పెద్ద మనసు..

ఓనర్లుగా ఉద్యోగులు!



నెలకోసారి జీతమిచ్చే కంపెనీలే కానీ ఆదాయంలో వాటా ఇచ్చే సంస్థల గురించి అరుదుగా వింటుంటాం. అలాంటిదే ఈ భారతీయ ఐటీ కంపెనీ. తమ ఉద్యోగులకు కంపెనీలో ఏకంగా 33 శాతం వాటాను ఇచ్చేస్తోంది.

అంతేకాదు ఒక్కొక్కరికీ రూ.15 లక్షల విలువైన కార్లు అందించింది. కంపెనీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న కొందరు ఉద్యోగులనైతే 'కో ఫౌండర్లు'గా ప్రకటించేసింది.

**33 శాతం ఉద్యోగులకే..**

ఉద్యోగుల పట్ల పెద్ద మనసు చాటుకున్న ఈ ఐటీ కంపెనీ పేరు 'ఐడియాస్2ఐటీ' (%×ఎముం2×ు%) భారత్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన ఈ టెక్ సంస్థ తమ 100 మిలియన్ డాలర్ల ( సుమారు రూ.832 కోట్లు) కంపెనీ యాజమాన్యంలో 33 శాతాన్ని ఉద్యోగులకు బదిలీ చేయనున్నట్లు ప్రకటించింది. ఇందులో 5 శాతాన్ని 2009లో కంపెనీ పెట్టినప్పటి నుంచి నమ్మకంగా పనిచేస్తున్న 40 ఉద్యోగులకు, మిగిలినదాన్ని మిగతా 700 మంది సిబ్బందికి పంచనున్నట్లు పేర్కొంది.

**150 మందికి కార్లు**


కంపెనీలో వాటాతో పాటు తమ వద్ద ఐదేళ్లకు పైగా సేవలందించిన 50 మంది ఉద్యోగులకు 50 కార్లను కంపెనీ వ్యవస్థాపకులు మురళీ వివేకానందన్, భవాని రామన్ అందజేశారు. ఉద్యోగులు రూ. 8-15 లక్షల ధర రేంజ్‌లో మారుతీ సుజుకి లైనప్ నుంచి తమకు నచ్చిన వాహనాలను ఎంచుకోవడానికి కంపెనీ అవకాశం కల్పించింది. అంతేకాదు.. ఉద్యోగులకు ఎటువంటి ఖర్చు లేకుండా వీటిని వారి సొంత పేర్లతో రిజిస్టర్ చేసి మరీ ఇచ్చింది. కాగా ఇదివరకే 2022లో ఐదేళ్లు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు ఇలాగే 100 కార్లను అందించింది.

**సామాన్య యువతకు అవకాశం**

2009లో ప్రారంభించి 100 మిలియన్ డాలర్ల సంస్థగా ఎదిగామని, దీని ఫలాలను తమ ఉద్యోగులతో పంచుకోవాలకోవాలనుకుంటున్నట్లు ఐడియాస్2ఐటీ వ్యవస్థాపకుడు మురళీ వివేకానందన్ వెల్లడించినట్లుగా వార్తాసంస్థ వియాన్ పేర్కొంది. ఎంప్లాయీ ఓనర్‌షిప్ ప్రోగ్రామ్ చొరవలో భాగంగా కంపెనీ దీన్ని చేపట్టింది. ఈ కంపెనీకి భారత్‌తోపాటు యూఎస్, మెక్సికో దేశాల్లో మొత్తం 750 మంది ఉద్యోగులు ఉన్నారు.

మరో విశేషం ఏటంటే ఈ కంపెనీ ఉద్యోగుల కోసం ఐఐటీల వెంట పడదు. చిన్న చిన్న పట్టణాలకు చెందిన సామాన్య యువతనే నియమించుకుంటుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

కంపెనీ విలువను నాలుగు సంవత్సరాల వ్యవధిలో మూడు రెట్లు పెంచే వ్యూహంతో ఉన్న చెప్పిన మురళీ వివేకానందన్ కంపెనీ ప్రారంభించడదానికి ముందు సన్, ఒరాకిల్, గూగుల్ సంస్థల్లో పనిచేశారు. ప్రస్తుతం యూఎస్ ఉంటున్న ఆయన భారత్‌లోని చెన్నై, మెక్సికో మధ్య తిరుగుతూ ఉంటారు.




## సిరాజ్ స్వింగ్ కు సపారీలు క్లీన్ బౌల్డ్. 55 పరుగులకుఅలౌట్

తొమ్మిది ఓవర్లకు 15 పరుగులిచ్చి ఆరు వికెట్లు తీసుకున్న హైదరాబాదీకేప్‌టౌన్: దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టులో మహ్మద్ సిరాజ్ అద్భుతమైన బౌలింగ్ చేశాడు..

నిప్పులు చెరిగే బంతులు సంధిస్తూ సఫారీలకు ముచ్చెమటలు పట్టించాడు అతడి ధాటికి దక్షిణాఫ్రికా ఆరు వికెట్లు సమర్పించుకుంది. తొలుత ఐడెన్ మార్‌క్రమ్ (2), డీన్ ఎల్గర్ (4), టోనీ డిజోర్జి (2)ని వెనక్కి పంపించిన సిరాజ్.. ఆ తర్వాత బెడింగ్‌హామ్ (12), మార్కో జాన్‌సెన్ (0) వెరినీ (15) లను పెవిలియన్ కు చేర్చాడు.. భారత్ పేస్ బౌలింగ్ దెబ్బకు సౌతాఫ్రికా 55 పరుగులకే అలౌటైంది.బూమ్రా , ముఖేష్ లు రెండేసి వికెట్లు పడగొట్టారు. ఒక వికెట్ తీసుకున్నారు..టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన సౌతాఫ్రికాకు నాలుగో ఓవర్లోనే సిరాజ్ షాకిచ్చాడు. సిరాజ్ వేసిన ఆ ఓవర్లో మార్క్‌రమ్ (2).. స్లిప్స్‌లో యశస్వి జైస్వాల్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. సిరాజ్ తన తర్వాతి ఓవర్లో సఫారీ సారథి డీన్ ఎల్గర్ (4)ను బౌల్డ్ చేసి ఆ జట్టుకు డబుల్ స్ట్రోక్ ఇచ్చాడు. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ట్రిస్టన్ స్టబ్స్ (3) ను బుమ్రా ఔట్ చేశాడు. పదో ఓవర్లో సిరాజ్.. వన్ డౌన్ బ్యాటర్ జోర్జి (2) ను పెవిలియన్ చేర్చాడు. ఫలితంగా దక్షిణాఫ్రికా.. 10 ఓవర్లలో 15 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది.

ఐదో స్థానంలో వచ్చిన బెడింగ్‌హమ్ (12) బుమ్రా వేసిన 11 వ ఓవర్లో రెండు బౌండరీలు కొట్టాడు. ఐదు ఓవర్ల పాటు వికెట్ల పతనాన్ని అడ్డుకున్న అతడిని సిరాజ్ ఔట్ చేశాడు. 16వ ఓవర్లో సిరాజ్ వేసిన రెండో బంతికి బెడింగ్‌హమ్.. జైస్వాల్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఇదే ఓవర్లో సిరాజ్.. ఐదో బంతికి మార్కో జాన్సెన్ (0)ను కూడా పెవిలియన్‌కు పంపాడు.

## రెండో వికెట్ కోల్పోయిన టీమిండియా



మూడో వికెట్ కోల్పోయిన టీమిండియా 105 పరుగుల వద్ద టీమిండియా మూడో వికెట్ కోల్పోయింది.నంద్రే బర్గర్ బౌలింగ్‌లో శుభ్‌మన్ గిల్ (36) ఔటయ్యాడు. విరాట్ కోహ్లి (16), శ్రేయస్ అయ్యర్ క్రీజ్‌లో ఉన్నారు. రెండో వికెట్ కోల్పోయిన టీమిండియా 39 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద రోహిత? శర్మ ఔటయ్యాడు. నంద్రే బర్గర్ బౌలింగ్‌లో జన్సెన్‌కు క్యాచ్ ఇచ్చి హిట్‌మ్యాన్ పెవిలియన్‌కు చేరాడు. 16 ఓవర్ల తర్వాత టీమిండియా స్కోర్ 90/2గా ఉంది. శుభ్‌మన్ గిల్ (24), విరాట్ కోహ్లి (1) క్రీజ్‌లో ఉన్నారు. ఆధిక్యంలోకి వచ్చిన టీమిండియా 10: సౌతాఫ్రికాతో రెండో టెస్టులో టీమిండియా ఆధిక్యంలోకి వచ్చింది. కేప్‌టౌన్ వేదికగా ఆతిథ్య జట్టును 55 పరుగులకే ఆలౌట్ చేసిన భారత్ ఇన్నింగ్స్ మొదలుపెట్టిన తొలి పది ఓవర్లలోనే లీడ్ సంపాదించింది.ఆరంభంలోనే ఓపెనర్ యశస్వి జైస్వాల్ వికెట్ కోల్పోయినా.. మరో ఓపెనర్, కెప్టెన్ రోహిత్ శర్మ అద్భుతంగా ఆడుతున్నాడు. ఈ నేపథ్యంలో పది ఓవర్లు ముగిసే సరికి వికెట్ నష్టానికి 58 పరుగులు సాధించిన టీమిండియా మూడు పరుగుల స్వల్ప ఆధిక్యంలో నిలిచింది. రోహిత్ శర్మ 37 బంతుల్లో 38 పరుగులు సాధించి జోరు మీదున్నాడు. మరో ఎండ్‌లో శుబ్‌మన్ గిల్ ఆరు పరుగులతో ఆడుతున్నాడు. తొలి వికెట్ కోల్పోయిన టీమిండియా సిరాజ్ (9-3-15-6), ముకేశ్ కుమార్ (2.2-2-0-2), బుమ్రా (8-1-25-2) నిప్పులు చెరగడంతో సౌతాఫ్రికాను తొలి ఇన్నింగ్స్‌లో 55 పరుగులకే ఆలౌట్ చేసిన టీమిండియా.. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించి 17 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. రబాడ? బౌలింగ్ యశస్వి జైస్వాల్ (0) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. 3 ఓవర్ల తర్వాత భారత్ స్కోర్ 20/1గా ఉంది. ఎంగిడి వేసిన రెండో ఓవర్‌లో మూడు బౌండరీలు బాది రోహిత్ శర్మ జోరుమీదున్నాడు.

సౌతాఫ్రికా వర్సెస్ ఇండియా రెండో టెస్టు తుదిజట్లుసౌతాఫ్రికాజి

డీన్ ఎల్గర్ (కెప్టెన్), ఐడెన్ మార్క్రమ్, టోనీ డి జోర్జీ, ట్రిస్టన్ స్టబ్స్, డేవిడ్ బెడింగ్హామ్, కైల్ వెర్రెన్నె(వికెట్ కీపర్), మార్కో జాన్సెన్, కేశవ్ మహారాజ్, కగిసో రబాడ, నంద్రే బర్గర్, లుంగి ఎంగిడి.

టీమిండియా

రోహిత్ శర్మ(కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుబ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ కృష్ణ, ముకేష్ కుమార్.

## ప్రతిష్టాత్మక అవార్డుల రేసులో సూర్యకుమార్, యశస్వి జైస్వాల్



ఐసీసీ ప్రతిష్టాత్మక అవార్డులైన మెన్స్ టీ20 ప్లేయర్ ఆఫ్ ద ఇయర్ (2023), మెన్స్ ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ (2023) రేసులో ఇద్దరు టీమిండియా స్టార్ ఆటగాళ్లు నిలిచారు.మెన్స్ టీ20 ప్లేయర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు నామినీస్ జాబితాలో విధ్వంసకర ఆటగాడు సూర్యకుమార్ యాదవ్.. మెన్స్ ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు నామినీస్ జాబితాలో యశస్వి జైస్వాల్ ఉన్నారు.టీ20 ప్లేయర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు రేసులో స్కైతో పాటు జింబాబ్వే ఆటగాడు సికందర్ రజా, న్యూజిలాండ్ ఆటగాడు మార్క్ చాప్‌మన్, ఉగాండ ఆటగాడు అల్పేశ్ రామ్‌జనీ ఉండగా.. ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు రేసులో యశస్వితో పాటు న్యూజిలాండ్ ఆటగాడు రచిన్ రవీంద్ర, సౌతాఫ్రికా పేసర్ గెరాల్డ్ కొయెట్జీ, శ్రీలంక పేసర్ దిల్షన్ మధుషంక నిలిచారు. గతేదాది ప్రదర్శన ఆధారంగా ఐసీసీ ఆయా ఆటగాళ్లను నామినేట్ చేసింది.2023 టీ20ల్లో సూర్యకుమార్ యాదవ్ (17 ఇన్నింగ్స్‌ల్లో 48.86 సగటున 155.95 స్ట్రయిక్‌రేట్‌తో 733 పరుగులు)2023 టీ20ల్లో సికందర్ రజా (11 ఇన్నింగ్స్‌ల్లో 51.50 సగటున 150.14 స్ట్రయిక్‌రేట్‌తో 515 పరుగులు), బౌలింగ్‌లో 14.88 సగటున 6.57 ఎకానమీతో 17 వికెట్లు2023 టీ20ల్లో అల్పేశ్ రామ్‌జనీ (30 మ్యాచ్‌ల్లో 8.98 సగటున 4.77 ఎకానమీతో 55 వికెట్లు)



# దేవర కోసం ఓ ప్రపంచాన్ని సృష్టిస్తున్న కొరటాల

దేవర కోసం ఆ ప్రపంచాన్ని సృష్టిస్తున్న కొరటాల శివ
దేవరతో పదేళ్లు వెనక్కి వెళ్తున్నారు కొరటాల శివ. అప్పట్లో మిర్చి కు ఎంత కష్టపడ్డారో తెలియదు కానీ.. దానికి రెండింతలు దేవరపై ఫోకస్ చేస్తున్నారు ఈ దర్శకుడు.

ఒక్క ఫ్లాప్‌తోనే కొరటాలలో
ఈ రేంజ్ కసి ఎందుకు పెరిగింది..? ఆచార్య ఫలితం ఈయన్ని అంతగా డిస్టర్బ్ చేసిందా లేదంటే ఇంకా ఏదైనా కారణాలున్నాయా..? అసలు దేవర ఎలా వస్తుంది..?

ఇవన్నీ ఎక్స్‌క్లూజివ్ స్టోరీలో చూసేద్దామా.. ఈ పాటలాగే దేవర కూడా అదిరిపోవాలని అహర్నిషలు కష్టపడుతున్నారు కొరటాల శివ.


దేవరతో పదేళ్లు వెనక్కి వెళ్తున్నారు కొరటాల శివ. అప్పట్లో మిర్చి కు ఎంత కష్టపడ్డారో తెలియదు కానీ.. దానికి రెండింతలు దేవరపై ఫోకస్ చేస్తున్నారు ఈ దర్శకుడు. ఈ పాటలాగే దేవర కూడా అదిరిపోవాలని అహర్నిషలు కష్టపడుతున్నారు కొరటాల శివ. ఒక్క ముక్కలో చెప్పాలంటే.. తన తొలి మిర్చి కోసం ఎంత కష్టపడ్డారో తెలియదు కానీ దానికంటే రెండింతలు ఎక్కువగా దీనికోసం ప్రాణం పెడుతున్నారీయన. ఆచార్య ఫలితం ఈయన్ని అంతగా డిస్టర్బ్ చేసింది.. అలాంటి డిజాస్టర్ తర్వాత తనను నమ్మిన తారక్‌కు బ్లాక్‌బస్టర్ ఇవ్వాలని ఏడాదిన్నరగా చెమటోడుస్తున్నారు కొరటాల. కేవలం స్క్రిప్ట్ కోసమే ఆర్నెళ్లు వర్క్ చేసిన కొరటాల.. ప్రీ ప్రొడక్షన్ కోసం మరో ఆర్నెళ్లు తీసుకున్నారు. అన్నీ కుదిరాకే దేవర సెట్స్‌పైకి వచ్చింది. హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న దేవర కోసం హాలీవుడ్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కెమెరా అయిన అలెక్స్ %ూూాఖీ%, అర్రీ సిగ్నేచర్ ప్రైమ్ లెన్స్ వాడుతున్నారు కొరటాల. ఈ యాక్షన్ సీక్వెన్స్‌లు ఇండియన్ స్క్రీన్‌పై నెవర్ బిఫోర్ అన్నట్లు చిత్రీకరిస్తున్నారు. సముద్రం నేపథ్యంలో తెరకెక్కుతున్న కావడంతో విజువల్ ఎఫెక్ట్స్ భారీగానే ఉండబోతున్నాయి. పైగా ఇది రెండు భాగాలుగా రాబోతుంది. క్లైమాక్స్‌లో పార్ట్ 2కి సంబంధించిన లీడ్ ఇవ్వనున్నారు కొరటాల. జాన్వీ ఈ తోనే పరిచయం అవుతున్నారు. దేవరతో హిట్ కొట్టి.. ఆచార్య గాయానికి మందేయాలని చూస్తున్నారు కొరటాల. అందుకే అన్నీ దగ్గరుండి చూసుకుంటున్నారు. తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ ఆకట్టుకుంటుంది. చుట్టూ సముద్రం, మధ్యలో పడవ, సముద్రాన్ని ఏలడానికి వచ్చే దేవరలా రాజసంగా నిలబడిన జూనియర్ ఎన్టీఆర్ అన్నీ అదిరిపోయాయి. జనవరి 8న ఈ చిత్ర టీజర్ విడుదల కానుంది. సైఫ్ అలీ ఖాన్ ఇందులో విలన్‌గా నటిస్తున్నారు. అనిరుధ్ సంగీతం దేవరకు ప్రధానాకర్షణ. ఏప్రిల్ 5న దేవర మొదటి భాగం విడుదల కానుంది.





## జనవరి 5న అయలాన్ ట్రైలర్

సంక్రాంతి సీజన్ ని టార్గెట్ చేస్తూ ఇప్పటికే తెలుగులో చాలా మంది స్టార్ హీరోలు తమ సినిమాలని రిలీజ్ రేస్ లో నిలబెట్టారు. వీటికే థియేటర్స్ దొరుకుతాయో లేదో అనుకుంటూ ఉంటే తమిళ డబ్బింగ్ సినిమాలు కూడా విడుదల కానున్నాయి. ఇందులో హీరో శివ కార్తికేయన్ నటించిన 'అయలాన్' కూడా ఉంది. దీపావళి పండగ గిఫ్ట్ గా నవంబర్ 10న రిలీజ్ కావాల్సిన అయలాన్ సినిమా 2024 సంక్రాంతికి వాయిదా పడింది. విజువల్ ఎఫెక్ట్స్ డిలే అవుతుండడంతో మేకర్స్ వాయిదా నిర్ణయాన్ని తీసుకున్నారు. సంక్రాంతి బర్త్ కన్ఫర్మ్ చేసుకున్న అయలాన్ సినిమా ప్రమోషన్స్ ని స్టార్ట్ చేసి ఇప్పటికే టీజర్, సాంగ్స్ ని రిలీజ్ చేసారు. హై టెక్నీకల్ వాల్యూస్ తో కోలీవుడ్ లో గేమ్ ఛేంజర్ గా అయలాన్ రూపొందుతుంది అనే విషయాన్ని ఆడియన్స్ లోకి ఎక్కువగా తీసుకోని వెళు _న్నారు మేకర్స్. రిలీజ్ డేట్ దగ్గర పడుతూ ఉండడంతో అయలాన్ ట్రైలర్ ని రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేసారు మేకర్స్. ఈ ట్రైలర్ ని జనవరి 5న రిలీజ్ చేస్తున్నట్టుగా చిత్ర యూనిట్ అనౌన్స్ చేశారు. ట్రైలర్ కోసం చాలా రోజులుగా వెయిట్ చేస్తున్న శివ కార్తికేయన్ ఫ్యాన్స్ ఇప్పటినుంచే సోషల్ మీడియాలో అయలాన్ ట్యాగ్ ని ట్రెండ్ చేసే పనిలో ఉన్నారు. సైన్స్ ఫిక్షన్ డ్రామాగా రూపొందిన ఈ మూవీని రవికుమార్ డైరెక్ట్ చేశాడు. రెహమాన్ మ్యూజిక్, భారి విజువల్ ఎఫెక్ట్స్%ూా% ఈ రెండు ఎలిమెంట్స్ అయలాన్ సినిమాని అవుట్ స్టాండింగ్ ప్రాజెక్ట్ గా నిలబెడతాయని కోలీవుడ్ వర్గాలు మాట్లాడుకుంటున్నాయి. శివ కార్తికేయన్ మార్కెట్ కన్నా ఎక్కువ బడ్జెట్ తో అయలాన్ సినిమాని నిర్మిస్తున్నారు, దీంతో అగ్రెసివ్ గా ప్రమోషన్స్ చేయాల్సి వస్తుంది. మరి శివ కార్తికేయన్ ఎంతవరకు ఈ మూవీని ఆడియన్స్ లోకి తీసుకోని వెళ్తాడు? పాన్ ఇండియా మార్కెట్ ని టార్గెట్ చేస్తాడా లేక సౌత్ కి మాత్రమే పరిమితం అవుతాడా అనేది చూడాలి.

## దూసుకొస్తున్న 'తండేల్'..




సినిమాల పరంగా వరుస ఫ్లాపుల్లో ఉన్న అక్కినేని నాగ చైతన్య%ూా% రీసెంట్‌గా ధూత సిరీస్‌తో ఓటిటిలోకి ఎంట్రీ ఇచ్చి హిట్ కొట్టాడు. ఇదే జోష్‌ని కంటిన్యూ చేస్తూ%ూా% ఇప్పుడు తండేల్‌గా జెట్ స్పీడ్‌లో దూసుకొస్తున్నాడు.కార్తికేయ 2తో పాన్ ఇండియా హిట్ కొట్టిన చందూ మొండేటి%ూా% ఈసారి చైతన్యకు సాలిడ్ హిట్ ఇవ్వాలని భారీ ప్రాజెక్ట్ చేస్తున్నాడు. గతంలో చందు, చై కలిసి చేసిన ప్రేమమ్, సవ్యసాచి అనుకున్నంత రేంజ్‌లో ఆకట్టుకోలేకపోయాయి. అందుకే ఈసారి శ్రీకాకుళం నేపథ్యంలో సముద్రం బ్యాక్ డ్రాప్‌లో కొన్ని రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా 'తండేల్' సినిమా చేస్తున్నారు. చైతన్య కెరీర్లోనే హైయెస్ట్ బడ్జెట్‌తో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. దీంతో తండేల్ పై భారీ అంచనాలున్నాయి. ఇటీవలే షూటింగ్ మొదలు పెట్టిన ఈ సినిమా నుంచి%ూా% నాగ చైతన్య ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. రీసెంట్‌గా సముద్రం మధ్యలో తండేల్ షూటింగ్ అంటూ అప్డేట్ ఇచ్చారు. ఇదే స్పీడ్‌లో ఏ మాత్రం తగ్గకుండా ఇప్పుడు గ్లింప్స్‌కి సంబందించిన అప్డేట్ ఇచ్చారు%ూా% ఎసెన్స్ ఆఫ్ తండేల్‌ను జనవరి 5న సాయంత్రం 5 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. దీంతో తండేల్ కథ పై ఓ క్లారిటీ రానుంది. ఖచ్చితంగా ఈ సినిమాతో చైతన్య మాస్ ట్రీట్ ఇవ్వడం గ్యారెంటీ అని అక్కినేని అభిమానులు నమ్ముతున్నారు. ఈ మధ్య అక్కినేని హీరోలు రేసులో వెనకబడిపోయారు. అందుకే%ూా% సంక్రాంతికి రానున్న నాగార్జున 'నా సామిరంగ', చైతన్య 'తండేల్' పై భారీ ఆశలు పెట్టుకున్నారు.




## ఓటీటీ లోకి వచ్చేస్తున్న యానిమల్ మూవీ..?

బాలీవుడ్ స్టార్ హీరో రణ్ బీర్ కపూర్, అర్జున్ రెడ్డి ఫేమ్ సందీప్ రెడ్డి వంగ కాంబో లో వచ్చిన యానిమల్ మూవీ గత ఏడాది డిసెంబర్ 1 న విడుదల అయి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. సందీప్ అర్జున్ రెడ్డి సినిమా తో ఓవర్ నైట్ స్టార్ డైరెక్టర్ గా మారిపోయాడు.ఆతర్వాత ఇదే సినిమాను బాలీవుడ్ లో తెరకెక్కించి మరో సారి బ్లాక్ బస్టర్ హిట్ ను అందుకున్నాడు. ఇక ఇప్పుడు యానిమల్ సినిమా తో సంచలన హిట్ ను అందుకున్నాడు.బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్, రష్మిక మందన్న కలిసి నటించిన ఈ సినిమాకు తెలుగు, హిందీలో మంచి రెస్పాన్స్ వచ్చింది.ఇక ఈ ఇప్పుడు ఓటీటీ లోకి ఎప్పుడు వస్తుందా అనే విషయం పై ఆసక్తి నెలకొంది. యానిమల్ మూవీ ఇప్పటికి కూడా కొన్ని చోట్ల స్క్రీనింగ్ అవుతుంది. అయితే ఈ ఓటీటీ రిలీజ్ పై ఇప్పటికే చాలా రూమర్స్ వచ్చాయి. జనవరి 26న స్ట్రీమింగ్ అవుతుందంటూ ఆ మధ్య ప్రచారం జరిగింది . అయితే ఈ ఇప్పుడు అనుకున్న దాని కంటే ముందుగానే ఓటీటీ లోకి వస్తుందని తెలుస్తోంది.యానిమల్ ఓటీటీ రైట్స్ భారీ ధరకు అమ్ముడయ్యాయి. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సంస్థ భారీ రేటుకు దక్కించుకుంది. ఇక యానిమల్ సినిమా ను జనవరి 15న సంక్రాంతి సందర్భంగా ఓటీటీ లో స్ట్రీమింగ్ చేయనున్నారని సమాచారం.త్వరలోనే దీని పై అధికారిక ప్రకటన కూడా రానున్నట్లు తెలుస్తుంది.. యానిమల్ సినిమా లో బాబీ డియోల్ విలన్ గా నటించాడు. అలాగే అనిల్ కపూర్ కీలక పాత్రలో నటించి మెప్పించారు. ఈ సినిమాలో మరో హీరోయిన్ గా నటించిన తృప్తి డిమ్రి బాగా పాపులర్ అయింది.ఈ సినిమా ప్రపంచవ్యాప్తం గా భారీ కలెక్షన్స్ వసూల్ చేసింది. మరి ఓటీటీ లో ఎలాంటి రికార్డ్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

# 2024లోనూ నాని పర్ఫెక్ట్ ప్లానింగ్

2024లోనూ పర్ఫెక్ట్ ప్లానింగ్ తో నానిఎవరెలా ఉన్నా నా పని నేను చేసుకుంటా అనే హీరో నాని. హిట్టు ఫ్లాపులతో ఈయనకు పనిలేదు.. వరస లు చేసామా లేదా అనేది మాత్రమే చూస్తుంటారు న్యాచురల్ స్టార్. దానికితోడు 2023 మాంచి బూస్టప్ ఇవ్వడంతో 2024ను మరింత గ్రాండ్‌గా ప్లాన్ చేస్తున్నారీయన. మరింతకీ న్యూ ఇయర్‌లో నాని ప్లానింగ్ ఏంటి..? ఈ ఏడాది ఎన్ని లతో రాబోతున్నారు..? 2017 తర్వాత నానికి అంత బాగా కలిసొచ్చింది గతేడాదే. 2023 మొదట్లో దసరా.. చివర్లో హాయ్ నాన్నతో మాస్ క్లాస్ విజయాలు అందుకున్నారు నాని. ఎవరెలా ఉన్నా నా పని నేను చేసుకుంటా అనే హీరో నాని. హిట్టు ఫ్లాపులతో ఈయనకు పనిలేదు.. వరస లు చేసామా లేదా అనేది మాత్రమే చూస్తుంటారు న్యాచురల్ స్టార్. దానికితోడు 2023 మాంచి బూస్టప్ ఇవ్వడంతో 2024ను మరింత గ్రాండ్‌గా ప్లాన్ చేస్తున్నారీయన. 2017 తర్వాత నానికి అంత బాగా కలిసొచ్చింది గతేడాదే. 2023 మొదట్లో దసరా.. చివర్లో హాయ్ నాన్నతో మాస్ క్లాస్ విజయాలు అందుకున్నారు నాని. ఈ రెండు లు కలిపి దాదాపు 170 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసాయి. దసరాకు 65 కోట్ల షేర్ వస్తే.. హాయ్ నాన్న దాదాపు 40 కోట్ల వరకు వసూలు చేసింది. ఇదే దూకుడు 2024లోనూ కొనసాగించాలని చూస్తున్నారు నాని. నాని ప్రస్తుతం వివేక్ ఆత్రేయ తెరకెక్కిస్తున్న సరిపోదా శనివారం తో బిజీగా ఉన్నారు. ఈ చిత్ర షూటింగ్‌ను మార్చ్‌లోపు పూర్తి చేసి సమ్మర్ రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నారు. అంటే సుందరానికి ఫ్లాప్ అయినా వివేక్‌పై నమ్మకంతో మరో ఛాన్స్ ఇచ్చారు నాని. సరిపోదా శనివారం పూర్తిగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తుంది. ఇందులో గ్యాంగ్ లీడర్ ఫేమ్ ప్రియాంక మోహన్



హీరోయిన్‌గా నటిస్తున్నారు. సరిపోదా శనివారం పూర్తి కాగానే హిట్ 3ని లైన్‌లోకి తీసుకురానున్నారు నాని. దీనికి ఆయనే నిర్మాత. 2024లోనే హిట్ 3 ఉంటుందని దర్శకుడు శైలేష్ కొలను కూడా కన్ఫర్మ్ చేసారు. అన్నీ కుదిర్తే హిట్ 3తో పాటు మరో ను 2024లో విడుదల చేయాలనేది నాని ప్లాన్. 2017లో ఇలాగే 3 లతో వచ్చి హిట్స్ కొట్టారు న్యాచురల్ స్టార్. మరి మరోసారి ఇదే మ్యాజిక్ రిపీట్ చేస్తారా లేదా అనేది చూడాలిక.